


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 90 | శుక్రవారం 21 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 90 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 21 FRIDAY NOVEMBER 2025 PAGES : 8 Rs :2-00

## అణుయుద్ధం జరగకుండా అడ్డుకున్నా.. భారత్-పాక్‌పై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

- భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానన్న ట్రంప్
- 350 శాతం సుంకాలు విధిస్తానని బెదిరించడంతోనే ఇది సాధ్యమైందని వ్యాఖ్య
- యుద్ధానికి వెళ్లడం లేదని ప్రధాని మోదీ తనకు ఫోన్ చేసి చెప్పారన్న ట్రంప్
- మూడో వ్యక్తి మధ్యవర్తిత్వాన్ని మొదటి నుంచి ఖండిస్తున్న భారత్
- ఈ ఏడాది మే నుంచి 60 సార్లకు పైగా ఇదే విషయాన్ని చెప్పిన ట్రంప్



న్యూఢిల్లీ : అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్-పాకిస్థాన్ సంబంధాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య అణుయుద్ధం జరగకుండా తానే అడ్డుకున్నానని, 350 శాతం భారీ సుంకాలు విధిస్తానని బెదిరించడంతోనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. యుద్ధానికి వెళ్లడం లేదంటూ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా తనకు ఫోన్ చేసి చెప్పారని ట్రంప్ పేర్కొన్నారు.సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ హాజరైన యూఎస్-సౌదీ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్‌లో ఆయన మాట్లాడారు. "వివాదాలను పరిష్కరించడంలో నేను నిపుణుడిని. భారత్, పాకిస్థాన్ అణ్వాయుధాలతో యుద్ధానికి సిద్ధమయ్యాయి. మీరు యుద్ధం చేసుకోవచ్చు, కానీ రెండు దేశాలపై 350 శాతం సుంకాలు విధిస్తానని చెప్పాను. అణు ధూళి లాస్ ఏంజిల్స్‌పై తేలియాడటాన్ని నేను చూడలేను" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.లక్షలాది మంది ప్రాణాలను కాపాడినందుకు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా తనకు ఫోన్ చేసి ధన్యవాదాలు తెలిపారని ట్రంప్ చెప్పారు. ఈ ఏడాది మే నెల నుంచి ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇది 60 సార్లకుపైనే. అయితే, ఈ విషయంలో మూడో వ్యక్తి మధ్యవర్తిత్వాన్ని భారత్ మొదటి నుంచి ఖండిస్తూ వస్తోంది.పహల్గామ్ దాడికి ప్రతీకారంగా, పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్ర స్థావరాలపై భారత్ మే 7న 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఆ తర్వాత మే 10న ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ఫలితంగానే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని భారత్ స్పష్టం చేసింది. ఇందులో మరెవరి ప్రమేయం లేదని తేల్చిచెప్పింది.

## బిల్లుల ఆమోదానికి రాష్ట్రపతి, గవర్నర్లకు కాలపరిమితి లేదు

### సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు



న్యూఢిల్లీ: రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులకు గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపేందుకు ఎలాంటి కాలపరిమితి నిర్దేశించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే, బిల్లుల ఆమోదంలో గవర్నర్లు అనవసరంగా, అంతులేని జాప్యం చేస్తే న్యాయస్థానాలు జోక్యం చేసుకోవచ్చని, నిర్ణీత సమయంలోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించవచ్చని తేల్చిచెప్పింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 ప్రకారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన రిఫరెన్స్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం తన అభిప్రాయాన్ని వెల్లడించింది. గవర్నర్ నిర్ణయం తీసుకోకపోతే, కోర్టులే బిల్లుకు ఆమోదం తెలిపినట్లుగా భావించే "డీమ్డ్ అసెంట్" అనే భావన రాజ్యాంగ స్ఫూర్తికి, అధికారాల విభజన సిద్ధాంతానికి విరుద్ధమని ధర్మాసనం పేర్కొంది. ఇది న్యాయవ్యవస్థ కార్యనిర్వాహక విధులను స్వీకరించినట్లే అవుతుందని అభిప్రాయపడింది.అదే సమయంలో, ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ ఒక బిల్లుకు ఆమోదం నిరాకరిస్తే, దానిని తప్పనిసరిగా అసెంబ్లీకి తిరిగి పంపాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా చేయకుండా తన వద్దే అట్టిపెట్టుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. గవర్నర్ల విచక్షణాధికారాల వినియోగంపై న్యాయసమీక్ష చేయలేనప్పటికీ, వారు సుదీర్ఘకాలం పాటు ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఉంటే మాత్రం కోర్టులు జోక్యం చేసుకోవచ్చని తెలిపింది.గవర్నర్లకు కాలపరిమితి విధించడంపై గతంలో తమిళనాడు గవర్నర్ కేసులో ఇద్దరు న్యాయమూర్తుల బెంచ్ ఇచ్చిన తీర్పు నేపథ్యంలో రాష్ట్రపతి ఈ రిఫరెన్స్ చేశారు. దీనిపై పది రోజుల పాటు విచారణ జరిపిన ధర్మాసనం, ఈ మేరకు స్పష్టతనిచ్చినట్లు లైవ్‌లా తన కథనంలో పేర్కొంది. ఈ తీర్పుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తరచూ తలెత్తుతున్న ఈ వివాదానికి తెరపడినట్లయింది.

## మావోయిస్టు అగ్రనేతలపై హైకోర్టులో పిటిషన్.. పోలీసుల అదుపులో ఉన్నారా?

- మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డిపై హైకోర్టులో పిటిషన్
- నవంబర్ 18నే వారిని పోలీసులు నిర్బంధించారని ఆరోపణ
- ఏవోబీలో ఇద్దరు నేతల కోసం కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్
- హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత ఆపరేషన్ ముమ్మరం చేసిన బలగాలు




అమరావతి: మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు అగ్రనేతలు దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడం కలకలం రేపుతోంది. తెలంగాణకు చెందిన గంగాధర్ అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశారు. నవంబర్ 18నే భద్రతా బలగాలు వారిని నిర్బంధంలోకి తీసుకున్నాయని, వారిని కోర్టులో ప్రవేశపెట్టేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై రేపు హైకోర్టు ధర్మాసనం విచారణ జరపనుంది.ప్రస్తుతం ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏవోబీ) ప్రాంతంలో వీరిద్దరి కోసమే భద్రతా బలగాలు ముమ్మరంగా కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న తరుణంలో ఈ పిటిషన్ దాఖలు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా, ఆయన భార్య, అంగరక్షకులను భద్రతా బలగాలు మట్టుబెట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కేంద్రం 'ఆపరేషన్ కగార్'ను వేగవంతం చేసింది.ఈ నెల 28 నుంచి 30 వరకు జరగనున్న అఖిల భారత డీజీపీల సమావేశం నాటికి మావోయిస్టుల ప్రాబల్యాన్ని పూర్తిగా తగ్గించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు, మావోయిస్టు అగ్రనేతలను లొంగిపోయేలా చేసేందుకు తెలంగాణ ఎస్ఐబీ ప్రత్యేక వ్యూహాలతో ముందుకెళ్తోంది. కాగా, హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై రేపటి విచారణ తర్వాత ఈ వ్యవహారంపై స్పష్టత వచ్చే అవకాశం ఉందోొంది.

## ఎన్నికల్లో ఓటమి... మౌన దీక్ష చేపట్టిన ప్రశాంత్ కిశోర్



న్యూఢిల్లీ : రాజకీయ వ్యూహకర్త నుంచి నాయకుడిగా మారిన ప్రశాంత్ కిశోర్ (పీకే) ఒక రోజు మౌన దీక్ష చేపట్టారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన స్థాపించిన జన్ సూరజ్ పార్టీ ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో ఆత్మపరిశీలన కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. గురువారం పశ్చిమ చంపారన్ జిల్లాలోని చారిత్రక భితిహర్వా ఆశ్రమంలో ఆయన ఈ మౌన వ్రతాన్ని పాటించారు.సుమారు వందేళ్ల క్రితం మహాత్మా గాంధీ ఈ ఆశ్రమాన్ని స్థాపించారు. గాంధీ సిద్ధాంతాలను ఎంతగానో ఆరాధించే ప్రశాంత్ కిశోర్, తన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతి వంటి సహచరులతో కలిసి ఇక్కడికి చేరుకున్నారు. దీక్ష ప్రారంభించడానికి ముందు ఆశ్రమంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మూడేళ్ల క్రితం తన 3,500 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రను ప్రశాంత్ కిశోర్ ఇదే ప్రాంతం నుంచి ప్రారంభించడం గమనార్హం. ఆ పాదయాత్ర ముగిశాక, గతేడాది గాంధీ జయంతి రోజున ఆయన జన్ సూరజ్ పార్టీని అధికారికంగా ప్రకటించారు. ఇప్పుడు ఎన్నికల్లో ఎదురైన పరాజయంతో అదే గాంధీ స్ఫూర్తి కేంద్రమైన ఆశ్రమంలో మౌన దీక్ష చేపట్టడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### తిరుమలలో కల్తీ నెయ్యి కేసు...

## వైవీ సుబ్బారెడ్డిని హైదరాబాద్‌లో ప్రశ్నిస్తున్న సిట్ అధికారులు



అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం ఆరోపణలకు సంబంధించిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగా తిరు మల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మాజీ ఛైర్మన్, వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలోనే ఈ విచారణ కొనసాగుతోంది.తొలుత ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరు కావాలని వైవీ సుబ్బారెడ్డికి సిట్ అధికారులు విజయవాడ నుంచి నోటీసులు జారీ చేశారు. అయితే, తాను అక్కడికి రాలేనని ఆయన సమాధానం ఇవ్వడంతో, సిట్ అధికారులే నేరుగా హైదరాబాద్ కు వచ్చి ఆయన ఇంట్లోనే ప్రశ్నిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సుబ్బారెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఆ సమయంలో లడ్డూ తయారీకి నెయ్యి సరఫరా చేసిన సంస్థలు, వాటితో కుదుర్చుకున్న ఒప్పందాలు, ఛైర్మన్ హోదాలో తీసుకున్న నిర్ణయాలపై అధికారులు వివరాలు రాబడుతున్నట్లు సమాచారం.ఇదే కేసులో ఇప్పటికే వైవీ సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) అప్పన్నను సిట్ అధికారులు అరెస్ట్ చేసి విచారించారు. ఆయన నుంచి పలు కీలక విషయాలు సేకరించినట్లు తెలుస్తోంది. ఆ సమాచారం ఆధారంగానే ఇప్పుడు సుబ్బారెడ్డిని విచారిస్తున్నట్లు సమాచారం. ఈ విచారణ తర్వాత కేసులో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయోనని ఆసక్తి నెలకొంది.

## సీబీఐ కోర్టులో జగన్, సునీత.. ఎదురుపడ్డా మాటల్లేవ్, పలకరింపుల్లేవ్!



అమరావతి: హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టులో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి ఆయన కుమార్తె డాక్టర్ సునీత, అక్రమాస్తుల కేసు విచారణ నిమిత్తం వైసీపీ అధినేత ఒకే సమయంలో కోర్టుకు హాజరయ్యారు. అయితే, కోర్టు ప్రాంగణంలో ఎదురుపడినప్పటికీ జగన్ తన సోదరి సునీతను పలకరించకుండానే వెళ్లిపోవడం గమనార్హం.వివరాల్లోకి వెళితే, వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తును కొనసాగించాలన్న పిటిషన్‌పై వాదనల కోసం సునీత కోర్టుకు వచ్చారు. అదే సమయంలో, తనపై ఉన్న అక్రమాస్తుల కేసు విచారణలో భాగంగా జగన్ కూడా అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో కోర్టులో సునీతను చూసినప్పటికీ, జగన్ ఆమెతో మాట్లాడకుండా, పలకరించకుండానే ముందుకు సాగిపోయారు.ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కీలక వ్యక్తులు, వేర్వేరు కేసుల నిమిత్తం ఒకేసారి కోర్టుకు రావడం, కనీసం పలకరించుకోకపోవడం అక్కడున్న వారిని ఆశ్చర్యపరిచింది. వివేకా హత్య కేసులో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, బాబాయ్ కుమార్తెను జగన్ పలకరించకపోవడం రాజకీయంగానూ చర్చనీయాంశంగా మారింది.

# నల్లమోతు వారి పాలెం గ్రామ అభివృద్ధికి సహకరించండి

రాయల్ జర్నలిజం(బాపట్ల)నవంబర్ 20 : బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ లోని కొత్త నందాయ పాలెం మరియు నల్లమోతు వారి పాలెం గ్రామాల అభివృద్ధి కై కర్లపాలెం మండల పరిషత్ లో ఆమోదింపబడిన నిధుల విడుదల కోసం గురువారం బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ని తన కార్యాలయంలో కలిసి అభ్యర్థిస్తున్న నల్లమోతు వారి పాలెం ప్రాదేశిక నియోజవర్గ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు మరియు కొత్త నందాయ పాలెం సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ తరపున ఆ గ్రామ సీనియర్ టీడీపీ నేత ఆట్ల అయ్యప్ప రెడ్డి..శాసన సభ్యులు వేగేశన తో భేటీ అనంతరం ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, తన ప్రాదేశిక నియోజకవర్గం లోని నల్లమోతు వారి పాలెం మరియు కొత్త నందాయ పాలెం గ్రామాల అభివృద్ధికి మండల పరిషత్ లో ఆమోదింపబడిన నిధులు విడుదల కై తక్షణ చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చిన శాసనసభ్యులు వేగేశన కు ధన్యవాదాలు తెలియ చేశారు.



# ఎస్సీ ఎస్టీలపై దాడులు జరిగితే యంత్రాంగం తక్షణమే స్పందించి న్యాయం చేయాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

రాయల్ జర్నలిజం(బాపట్ల)నవంబర్ 20 : ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం జిల్లా స్థాయి పర్యవేక్షణ, నిఘా కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది.ఎస్సీ, ఎస్టీలకు అత్యాచార నిరోధక చట్టం రక్షణ వలయంగా ఉందని కలెక్టర్ అన్నారు. చట్టం పక్కాగా అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నా రు. సమాజంలో అట్టడుగున ఉన్న ఎస్సీ, ఎస్టీల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంఘటనలు జరిగితే బాధితులైన వారికి న్యాయం చేయాల్సి ఉందన్నారు. జీవో 95 ఆధారంగా బాధితులకు తక్షణమే సహాయక చర్యలు అందించాలన్నారు. పరిహారం, ఉద్యోగం కల్పించడం చట్టం నిబంధనలో ఉందన్నారు. గడిచిన రెండేళ్లలో 152 కేసులలో బాధితులకు రూ.1.44 కోట్లు చెల్లించమన్నారు. 29 కేసులను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారన్నారు. మరో 265 కేసులు కోర్టు పరిధిలోనే పెండింగ్ లో ఉందన్నారు. గడిచిన మూడు నెలలలో మూడు కేసుల వారు రాజీపడగా, ఒక కేసులో ముద్దాయిలకు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చిందన్నారు. బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఆ కేసులలో బాధితులు ఉద్యోగానికి అర్హులైతే వారి వివరాలను తక్షణమే సిద్ధం చేయాలన్నారు. ఇప్పటివరకు నమోదైన కేసులు వివరాలన్నీ గూగుల్ షీట్లో పొందుపరచాలని సూచించారు. పోలీసుల దర్యాప్తులో జాప్యం ఉండరాదన్నారు. బాధితులైన వారికి తక్షణమే న్యాయం చేయడం చట్టం బాధ్యతగా ఆయన వివరించారు.సఫాయి కర్మచారుల రహిత సమాజం నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, కమిటీ కన్వీనర్ రాజదిబోరా, కమిటీ సభ్యులు బి పోతురాజు, భగవాన్ దాస్, వెంకటప్రసాద్, ఆల్ ఫ్రెడ్ రాజ్ సువి సాల్మన్, డి ఇమ్మానియేల్, యు సుధాకర్, వాటిలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# హెల్మెట్ ధరించిన వారికి స్వీట్లు పంచి పెట్టిన కర్లపాలెం పోలీసులు



కర్లపాలెం నవంబర్ 20: వాహనాల తనిఖీలలో భాగంగా గురువారం కర్లపాలెం పోలీసులు సత్యవతి పేట వద్ద రహదారిపై హెల్మెట్ పెట్టుకుని ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని ఆపి వారికి మిఠాయిలు తినిపించి ఎంతో మందికి ఆదర్శంగా ఉంటున్నందుకు అభినందించారు. అదేవిధంగా హెల్మెట్ ధరించని వారిని ఆపి హెల్మెట్ ధరించకపోతే కలిగే నష్టాలను వివరిస్తూ వారికి ఫైన్ విధించారు. మొత్తం మీద పోలీసులు వాహనదారులకు స్వీట్ పెట్టడం పట్ల వాహనదారులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కర్లపాలెం ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ రహదారి నియమాలను పాటించేవారిని తాము ఎప్పుడు గౌరవిస్తామని, అలాంటి వారి నోరు తీపి చేస్తే మరో 10 మంది పాటిస్తారని ఉద్దేశం అన్నారు. మొత్తం మీద కర్లపాలెం పోలీసులు హెల్మెట్ పెట్టుకున్న వారికి నోట్లోకి స్వీట్లు పెట్టారు .పెట్టుకొని వారికి ఫైన్ విధించారు.ఈ కార్యక్రమంలో.పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక స్థిరత్వం మరియు అంకిత భావంతో విజయం సిద్ధిస్తుంది



రాయల్ జర్నలిజం(బాపట్ల)నవంబర్ 20 : విద్యార్థి జీవితం ఎంతో విలువైనదని, విద్యార్థులు తమ జీవన విధానంపట్ల శ్రద్ధ వహించి ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా మానసిక స్థిరత్వం మరియు అంకిత భావంతో నడిస్తే విజయం తప్పకుండా సిద్ధిస్తుందని ఐ.ఏ.ఆర్.ఐ. (న్యూ ఢిల్లీ) సీనియర్ శాస్త్రవేత్త డా.హరిత బొడ్డినేని అన్నారు. వ్యవసాయ కళాశాలలో జరుగుతున్న దీక్షారంభ పదవ రోజు సభలో జూమ్ మీటింగ్ ద్వారా విద్యార్థులకు సందేశమి స్తూ అకడమిక్ కెరీర్ లో సీనియర్ మెంటర్ షిప్ అతి ముఖ్యమైనదని, కొత్తగా చేరిన విద్యార్థులు తమ సీనియర్ల అనుభవాలను గ్రహించడం ద్వారా వ్యక్తిత్వాన్ని వికసింపజేసుకోవచ్చని, అది వారి విద్యకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రపంచం ఎంతో విశాలమైనదని ఒక చిన్న కుగ్రామం నుండి వచ్చినా శాస్త్రీయ పరిశోధనల ద్వారా ప్రపంచ స్థాయికి చేరుకోవచ్చన్నారు. వరి రకాల బయో ఫార్టిఫికేషన్ ద్వారా పోషకార లోప నిర్మూలన ఎలా సాధ్యమో ఆమె విద్యార్థులకు వివరించారు. తన విజయ యాత్రకు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ గీతం ఎంతో ప్రేరణనిచ్చిందని, ముఖ్యంగా తన తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహాన్ని ఎన్నటికీ మరువలేనని, తల్లిదండ్రులు తమ మీద పెట్టుకున్న ఆశలను సఫలీకృతం చేసేందుకు ప్రతి విద్యార్థి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డా.పి. ప్రసూన రాణి, డా. ఎం.శ్రీరేఖ, డా. లాల్ అహమద్ మొహమ్మద్, డా. ఎం. సంధ్య, బోధన మరియు బోధనేతర సిబ్బంది, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.




# పేద, మధ్యతరగతి కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుంది... వేగేశన




రాయల్ జర్నలిజం(బాపట్ల)నవంబర్ 20 : నియోజకవర్గం లో అర్హులైన 25 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ (సి.ఎం.ఆర్.ఎఫ్) రూ. 14,70,616/- విలువ గల చెక్కులు పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతులమీదుగా అందజేశారు. అనతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇది మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని, అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.






# విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయి... వేగేశన



రాయల్ జర్నలిజం(బాపట్ల)నవంబర్ 20 : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం బాపట్ల శాఖ గ్రంథాలయం నందు జరిగింది. ఈ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు హాజరయ్యారు. అనంతరం గ్రంథాలయ అధికారి ఏ .శివాజీ గణేషన్ అధ్యక్షతన సభనిర్వహించి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుంచి నిర్వహించిన కార్యక్రమాలను వాటి ఆవశ్యకతను వివరించారు. అనంతరం శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు అంటే విజ్ఞాన కేంద్రాలని తప్పనిసరిగా విద్యార్థినీ విద్యార్థులు వారి ఖాళీ సమయాలలో పాఠ్యపుస్తకాలతో పాటు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను కూడా చదువుకొని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలన్నారు. నేటి యువత సెల్ ఫోన్స్ కు ఆకర్షితులై పఠనాశక్తిని తగ్గించుకుంటున్నారని అలా కాకుండా గ్రంథాలయాలకు వెళ్లి అక్కడ ఉన్న పుస్తకాలను చదువుకొని ఉన్నత స్థితికి రావాలని సూచించారు. అనంతరం గ్రంథాలయానికి నూతన భవనం తప్పనిసరిగా నిర్మిద్దామని హామీ ఇచ్చారు. ఏ వి వి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి విద్యార్థిని విద్యార్థులు అందరూ గ్రంథాలయంలో సభ్యత్వాన్ని తీసుకొని అక్కడున్న పుస్తకాలు చదువుకొని జ్ఞానాన్ని సంపాదించుకోవాలని ఆయన కోరారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు నిరుద్యోగులకు వారి జీవితంలో ఉన్నత స్థితికి చేరటానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపి ఉన్నారు. ప్రముఖ రచయిత భవానీ దేవి వారోత్సవాలు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమునకు హాజరైన పెద్దలందరూ గ్రంథాలయాల ఆవశ్యకతను వివరించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ-విద్యార్థులకు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చేపల సుబ్రహ్మణ్యం, కార్యదర్శి శేషాద్రి నాయుడు, కళ్ళం హరినాథ్ రెడ్డి, శీలం శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ, బుర్లి రామ సుబ్బారావు, జి వి కోట వెంకటేశ్వర్ రెడ్డి వివిధ స్కూల్స్ చెందిన టీచర్స్ పట్టణ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గ్రంథాలయ అధికారి ఈ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించటానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఘనంగా కార్తీక దీపోత్సవం మహా కర్పూర హారతి

## పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన రెడ్డి





పిట్టలవానిపాలెం,నవంబర్ 20 పిట్టలవాని పాలెం మండల కేంద్రం,కొత్తపేట నందు వేంచేసి ఉన్న శ్రీశ్రీ పోతురాజు తాత సన్నిధి నందు కార్తీక మాసం చివరి రోజున ఏర్పాటు చేసిన లక్ష దీపోత్సవం మరియు మహా కర్పూర హారతి కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తొలి దీపాన్ని మరియు మహా కర్పూర జ్యోతిని వెలిగించిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి మరియు పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూధన రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాన్ని వెలిగించారు. ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్,కఎంచల వీరరాఘవరెడ్డి,పులుగు చినవీర రాఘవరెడ్డి,దేగల రవి రెడ్డి,అలవల అశోక్ రెడ్డి, పులి నాగేశ్వరరావు,పులుగు సుబ్బారెడ్డి,పులి సాయి శ్రీధర్ రెడ్డి,కుంచెల కిరణ్ కుమార్ రెడ్డి,పులి దినేష్ రెడ్డి,బాల శివకృష్ణారెడ్డి,గాదె యువసేన, గ్రామ పెద్దలు,మహిళలు మరియు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగరతీరంలో మారుమోగిన శివ నామస్మరణ



కాకినాడ,

కార్తీక మాస పుణ్యకాలంలో సాగరతీరాన శివనామ స్మరణతో మారుమోగిన వాతావరణంలో 50వ మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. యావత్ ప్రపంచ జీవకోటి సుభిక్షం కోసం కాకినాడ సాగర తీరంపై ఐదు దశాబ్దాల క్రితం నామన రామచంద్రరావు ప్రారంభించిన ఈ మహొత్సవం, ఆయన అనంతరం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిరంతరం కొనసాగుతోంది.ఈ సంవత్సరం స్వర్ణోత్సవ మహాకుంభాభిషేకం కావడంతో భారత యజ్ఞపీఠం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. కార్యక్రమం గణపతి పూజతో ప్రారంభమై, గోపూజ అనంతరం శ్రీ శ్రీ శ్రీ మంగళంబికా సమేత ఆది కుంభేశ్వర స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. కోటి ఎనిమిది శివలింగాల అభిషేకం, రసలింగానికి 108 కన్యలతో నిర్వహించిన కుంభాభిషేకం విశేష ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా తోట పుండరీకాక్షులు (బాబి) మాట్లాడుతూ, “50వ మహాకుంభాభిషేకం కావడంతో కమిటీ సభ్యులతో కలిసి భక్తుల సౌలభ్యం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. ఇక్కడ ఆది కుంభేశ్వర స్వామివారికి అభిషేకం చేస్తే మనోభిలాషలు నెరవేరతాయి. సంతానం లేని వారికి కూడా స్వామివారి అనుగ్రహంతో సంతానం ప్రసాదమౌతుందని తెలిపారు.మహొత్సవంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ పాల్గొని ఆలయ విశిష్టత గురించి తెలుసుకున్నారు. తోట పుండరీకాక్షులు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం స్వామి%-%అమ్మవార్ల కళ్యాణం నిర్వహించి, స్త్రీలకు పసుపు తాళ్లు, పురుషులకు రుద్రాక్షలు అందజేశారు.ఈ మహా కుంభాభిషేకానికి పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, బార్లపూడి క్రాంతి, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాస్, ఎనిమిరెడ్డి మాలకొండయ్య, సలాది శ్రీనివాస్, తోట పృధ్వీరాజ్, గంధం పలవరాజు తదితరులు హాజరయ్యారు.సాగరతీరంలో ప్రతిధ్వనించిన “హర హర మహాదేవ” నినాదాలతో 50వ మహా కుంభాభిషేకం భక్తి, వైభవాలకు నిదర్శనంగా నిలిచింది.

# ఈనెల 23న ఏ.పి.ఎమ్.ఈ.యూ జిజిహెచ్ బ్రాంచ్ ఎన్నికలు...



కాకినాడ,

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కాకినాడ బ్రాంచి ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ప్రాంగణం కార్యాచరణతో సందడి వాతావరణం నెలకుంది. రాష్ట్ర సంఘం తాజా తీర్మానం మేరకు కాకినాడ జిల్లా ఎన్నికల అధికారిగా పి.వి.వి. సుబ్బారావును నియమించినట్లు యూనియన్ నేతలు వెల్లడించారు. జిల్లా కార్యవర్గ ఎన్నికలతో పాటు జిల్లా సర్వసభ్య సమావేశం ఈ నెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు యూనియన్ కార్యాలయంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు వేగంగా పూర్తి చేస్తున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, ఓటింగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే విడుదల చేయగా, ఆసక్తి గల సభ్యులు నాయకత్వ స్థానాలకు పోటీ చేసేందుకు యూనియన్ కార్యాలయాన్ని సందర్శిస్తున్నారు. 22వ తేదీన నామినేషన్‌ల స్వీకరణ, 23వ తేదీన పరిశీలన, ఉపసంహరణ అనంతరం అదే రోజు ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం బ్యాలెట్ బాక్సులు, ఓటర్ల జాబితా, పోలింగ్ డెస్కులు వంటి ఏర్పాట్లు ప్రత్యేక బృందాల ద్వారా సిద్ధం చేస్తున్నారు.ప్రాంతీయ, రాష్ట్ర స్థాయి యూనియన్ నాయకులు వి. సాయి సత్యనారాయణ, ఏ. గిరిబాబు సహా అనేక మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికల కార్యక్రమానికి హాజరుకానుండడంతో ఆసుపత్రి ఉద్యోగుల్లో ఉత్సాహం నెలకొంది. సమావేశంలో వైద్య ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వేతనాలు, పదోన్నతులు, సేవా నియమావళి వంటి అంశాలపై చర్చించి పరిష్కార మార్గాలపై కార్యాచరణ ప్రకటించను న్నారు.జిల్లా యూనియన్ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికలను విజయవంతం చేయాలని రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ మరియు బ్రాంచ్ సెక్రటరీ బుడ్డిగ స్వామి బాబు, అలాగే జిజిహెచ్ కాకినాడ బ్రాంచ్ అధ్యక్షుడు కట్టిమేను మోహన్‌రావు పిలుపునిచ్చారు. కాకినాడ యూనియన్ ఎన్నికల నిర్వహణతో వైద్య ఉద్యోగి వర్గాల్లో ఉత్సాహం, ఆసక్తి నెలకొంది.

# ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి వినతి పత్రం అందజేసిన జగ్గయ్యపేట ఆర్టీసీ డిపో ఎన్.ఎం.యు.ఎ. యూనియన్ అసోసియేషన్ ప్రతినిధులు



**జగ్గయ్యపేట**

జగ్గయ్యపేట ఆర్టీసీ డిపో నుండి నడిచే ముఖ్యమైన దూరప్రాంత బస్సు సర్వీసులు ం సాయంత్రం 17.00 గంటలకు కాకినాడ, రాత్రి 21.00 గంటలకు శ్రీశైలం, ఉదయం 6.20 గంటలకు తిరుపతి, సాయంత్రం 18.00 గంటలకు తిరుపతి సూపర్ లగ్జరీ ం ఇటీవల రద్దు కావడంతో, ఈ కీలక సేవలను తిరిగి పునరుద్ధరించాల్సిన అత్యవసరతను వివరించే వినతిపత్రాన్ని ఎన్.ఎం.యు.ఎ.యూనియన్ ప్రతినిధులు ఈరోజు గౌరవ స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి సమర్పించారు.అలాగే, స్త్రీ శక్తి పథకం అమలులో నిలిచిపోవడంతో ఇంటర్ సర్వీసులుగా నడిచే జగ్గయ్యపేట%-%కోదాడ, జగ్గయ్యపేట%-%వైరా, జగ్గయ్యపేట%-%చింతిర్యాల రూట్లలో ప్రయాణికులు మరియు సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా ప్రతినిధులు వివరించారు. సిబ్బందిపై జరుగుతున్న భౌతిక దాడులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.వినతి పత్రం అందుకున్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రతినిధుల సమస్యలను పూర్తిగా శ్రద్ధతో విని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే స్పందనపై ఎన్.ఎం.యు.ఎ. ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు గంటా భాస్కరరావు, చైర్మన్ వడ్లమూడి రాంబాబు, సెక్రటరీ శ్రీ ఐ. నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పట్టా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలి

## వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



**జగ్గయ్యపేట**

పెనుగంచిప్రోలు మండల పరిధిలో పూర్తిగా దెబ్బతిన్న రహదారులు.వాహనాల్లో రాకపోకలు సాగించే ప్రయాణికులు నరకయాతన.పెనుగంచిప్రోలు మండల పరిధిలో ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మండలంలోని ముచ్చింతాల గ్రామ పరిధిలోని రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా నిత్యం ప్రయాణికుల రద్దీతో ఉండే రోడ్డు అధ్వానంగా, గుంతలమయంగా మారాయని అన్నారు. పెనుగంచిప్రోలు - ముండ్లపాడు రోడ్డు, పెనుగంచిప్రోలు - జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు - తాళ్లూరు, పెనుగంచిప్రోలు - గుమ్మడిదుర్రు, పెనుగంచిప్రోలు - వేమవరం, పెనుగంచిప్రోలు - సుబ్బాయిగూడెం, శనగపాడు రోడ్లన్ని పూర్తిగా కోతలకు గురై రోడ్లపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు. దానితో రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెనుగంచిప్రోలు మండల పరిషత్ సమావేశంలో రోడ్లను రిపేరు చేయాలని యంపిటిసి సభ్యులు తీర్మానం చేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ( తాతయ్య )కి చిత్తశుద్ధి ఉంటే సత్వరం నిధులను మంజూరు చేయించి మొంథా తుఫాన్ కారణంగా ధ్వంసం అయిన రోడ్ల మరమ్మత్తు పనులను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘం అధ్యక్షులు మార్కపూడి గాంధీ, జడ్పిటిసి సభ్యులు వూట్ల నాగమణి-నాగేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కీసర లోకేష్, నియోజకవర్గ కార్మిక విభాగ అధ్యక్షులు మెండెం రామారావు, మండల ఉపాధ్యక్షులు జక్కులూరి దేవదాస్,



గోనెల శివ జక్కులూరి తిరుమలరావు బెల్లంకొండ స్వామి కొలకాని జయరాజు, బెల్లంకొండ శ్రీరాములు, ఆళ్ల బాలు, బెల్లంకొండ శ్రీను, గద్దె కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానాన్ని విస్తరించే పుస్తక సంస్కృతిని ప్రోత్సహించేవి గ్రంధాలయాలు...

## సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్..



**కాకినాడ**

కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనముగా ముగింపువిద్య, క్రీడలకు అండగా నిలిచే హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ ప్రత్యేక ఆకర్షనీయంగా నిలిచారు.కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గత వారం రోజులుగా సాగిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. విజ్ఞానాన్ని విస్తరించే పుస్తక సంస్కృతిని ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఈ వారోత్సవాలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సమారోహానికి ముఖ్య అతిథులుగా డివిజనల్ పంచాయతీ అధికారి టి.అన్నమణి, సానా సతీష్ బాబు ఫౌండేషన్ అధ్యక్షులు తలాటం హరీష్ (హరీష్ స్పోర్ట్స్), ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.సి.హెచ్. వెంకట్రావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు బి. సూర్యనారాయణ, ప్రముఖ చిత్రకారులు-ఉపాధ్యాయులు ఎం.చిన్నబాబు, డీ.ఆర్.డీ.ఏ నిపుణులు ఎం.సత్యబాల, రామ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

**విద్య, క్రీడలకు హరీష్ సేవలు విశేషం....**

ఈ సందర్భంలో మాట్లాడిన హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ పుస్తకాలు వ్యక్తిత్వ వికాసానికి పునాది అన్న విషయం స్పష్టంచేశారు. గ్రంథాలయాలు విజ్ఞానాన్ని వెలుగులోకి తెచ్చే నిలయాలుగా అభివర్ణిస్తూ “ప్రతి విద్యార్థి రోజుకు కనీసం ఒక గంట పఠనానికి కేటాయిస్తే మేధో సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది” అన్నారు.విద్య, క్రీడా రంగాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలిచే వ్యక్తిగా పేరుపొందిన హరీష్, సానా సతీష్ బాబు ఫౌండేషన్ తరపున ఇప్పటికే అనేక గ్రంథాలయ సేవలు అందించామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఆయన ప్రసంగం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**వారోత్సవాల్లో విద్యార్థుల ప్రతిభ వికాసం...**

ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.సి.హెచ్. వెంకట్రావు మాట్లాడుతూ, గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చారని అన్నారు. జాతీయ నాయకులు, స్వాతంత్ర్యోద్యమం వంటి అంశాలపై పిల్లలు చూపిన సృజనాత్మకత ప్రశంసనీయమని పేర్కొన్నారు.జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉపగ్రంథాలయాధికారి (ఇన్‌చార్జ్) కె. కిషోర్ మాట్లాడుతూ, వారోత్సవాల్లో 600 మందికి పైగా విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటినట్లు తెలిపారు. అందులో 54 మందికి ప్రత్యేక బహుమతులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. “పోటీల్లో పాల్గొనడమే ప్రతి ఒక్కరి గెలుపు” అంటూ విద్యార్థులను అభినందించారు.హరీష్ వంటి సామాజిక సేవాభిలాషులు ముందుండి విద్య%-%క్రీడాభివృద్ధికి చేయూతనిస్తుండడం ఈ గ్రంథాలయ వారోత్సవాలను మరింత విలువైనవిగా మార్చింది.ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం. శ్రావ్య, గ్రంథాలయ సిబ్బంది ఏ.వీ.ఎస్. నాగేంద్ర కుమార్, ఎన్.వీ.ఎస్. ఫణీంద్ర కుమార్, టీ.వీర్రాజు, జి. దుర్గాప్రసాద్, వి. అరుణ, కార్యాలయ సిబ్బంది ఎస్.రాజు, టీ. సాయి వెంకట్రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు భారీగా పాల్గొన్నారు.

# టెన్త్, ఇంటర్, డిగ్రీతో చదువు ఆపేశారా.. ఉచితంగా శిక్షణ, మంచి ఉద్యోగాలు కూడా!

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువతకు అద్భుతమైన అవకాశాలు కల్పిస్తోంది. చదువు మధ్యలో ఆపేసిన వారికి, నైపుణ్యాలు నేర్చుకోవాలనుకునే వారికి ఉచిత శిక్షణ అందిస్తోంది. టెన్త్, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలకు సిద్ధం చేసేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసింది. కంప్యూటర్ బేసిక్స్, టాలీ, డిజిటల్ మార్కెటింగ్ వంటి కోర్సులతో పాటు, డిమాండ్ ఉన్న వృత్తుల్లో శిక్షణ ఇచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువతకు అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీతో చదువు ఆపేసిన వారికి ఉద్యోగాలు కల్పించే దిశగా అడుగులు వేస్తోంది. వీరిని ఉద్యోగాల దిశగా సన్నద్ధం చసేందుకు ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేసింది. ఈ సెంటర్లలో ఉచితంగా శిక్షణ అందిస్తారు.. ఆ తర్వాత వారి అర్హతను బట్టి వివిధ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కూడా కల్పిస్తారు. చదువు మధ్యలో ఆపేసిన వారికి లేదా నిర్దిష్ట వృత్తి నైపుణ్యాలు నేర్చుకోవాలనుకునే వారికి అవకాశాలు కల్పిస్తున్నారు. పదో



తరగతి తర్వాత ఇంటర్మీడియట్ లేదా డిప్లొమా పూర్తి చేసినవారు, అలాగే డిగ్రీ, బీటెక్ చదువును మధ్యలో ఆపేసిన వారికి స్కిల్ హబ్స్ ద్వారా ఉచితంగా శిక్షణ అందిస్తున్నారు. ఇక్కడ కంప్యూటర్ బేసిక్స్, టాలీ అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ వంటి కోర్సులతో పాటు, మార్కెట్లో డిమాండ్ ఉన్న అనేక వృత్తులకు సంబంధించిన శిక్షణ కూడా ఇస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలు పదో తరగతి తర్వాత ఇంటర్మీడియట్ లేదా డిప్లొమా చదివిన వారికి, అలాగే డిగ్రీ లేదా బీటెక్ కోర్సులను పూర్తి చేయలేకపోయిన వారికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. వారికి కొత్త ఉద్యోగ అవకాశాలు పొందడానికి లేదా సొంతంగా ఏదైనా వ్యాపారం ప్రారంభించడానికి ఉపయోగంగా ఉంటుంది.డిగ్రీ చదువుతూనే ఉద్యోగ నైపుణ్యాలు నేర్చుకునేందుకు ప్రభుత్వం డిగ్రీ కాలేజీల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో ఏఐ ఫండ్‌మెంటల్స్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ట్యాలీ విత్ జీఎస్టీ, డిజిటల్ మార్కెటింగ్ వంటి కోర్సులు నేర్పిస్తున్నారు. గతంలో డిగ్రీ పూర్తయ్యాక కోర్సులు నేర్చుకునేవారు.. కానీ ఇప్పుడు చదువుతూనే ఉద్యోగానికి సిద్ధమయ్యే అవకాశం కల్పించారు. ఇంజినీరింగ్ కాలేజీల్లో కూడా ఈ ప్రత్యేక శిక్షణ కేంద్రాలు నడుస్తున్నాయి. విద్యార్థులు చదువుతో పాటు ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చు. ఈ శిక్షణ వల్ల విద్యార్థులు డిగ్రీ పూర్తయ్యేలోపే ఉద్యోగాలకు సన్నద్ధం కావొచ్చు.ఆయా జిల్లాల్లో విద్యార్థులు ఎవరైనా ఈ సెంటర్లలో శిక్షణ తీసుకోవచ్చు. నైపుణ్య పోర్టల్ https://naipun-yam.ap.gov.in లో పేరు నమోదు చేసుకోవాలి. ఈ సెంటర్లలో ఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అంతేకాదు కొత్త బ్యాచ్ ఎప్పుడు ప్రారంభమవుతుందో వివరాలు చూసుకుని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సెంటర్లలో ఆయా పరిశ్రమలు, కంపెనీలకు అవసరమైన విధంగా శిక్షణ ఇస్తారు. అంతేకాదు ఏ రంగంపై ఆసక్తి ఉందో గుర్తించి అవసరమైన శిక్షణ కూడా ఇస్తారు. అంతేకాదు జిల్లాస్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నారు.. ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఆమెకు 13, అతడికి 40.. ఆస్తి కోసం ఇదేం కక్కుర్తి.. అడ్డంగా బుక్!



అమరావతి :ముక్కుపచ్చలారని 13 ఏళ్ల బాలికను 40 ఏళ్ల వ్యక్తితో వివాహం జరిపించేందుకు ప్రయత్నించారు ఆమె తల్లిదండ్రులు. అనంతరం గుట్టుచప్పుడు కాకుండా పెళ్లి చేశారు. అయితే పోలీసులు రంగంలోకి దిగడంతో అడ్డంగా బుక్ అయ్యారు. ఆస్తి ఆశతో బాలిక తల్లిదండ్రులు ఈ వివాహానికి ఒప్పుకున్నారని తెలిసింది. తర్వాత పోలీసులు ఇరు కుటుంబాలను హెచ్చరించారు. బాలికను బడికి పంపించకుంటే తమ శైలిలో బుద్ధి చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. బాల్యవివాహాలపై కఠిన చట్టాలున్నాయని.. కేసు పెడతామని బెదిరించారు.బాల్య వివాహాలు ముక్కుపచ్చలారని బాలికల జీవితాలను నానం చేస్తున్నాయి. ఇలాంటి వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని చట్టాలు చెబుతున్నా.. గ్రామీణ ప్రాంతాల్లో అక్కడక్కడా గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతూనే ఉండటం ఆందోళనకరంగా మారుతోంది. తాజాగా అలాంటి ఘటనే వెలుగులోకి వచ్చింది. ఓ 13 ఏళ్ల బాలికను.. 40 ఏళ్ల వ్యక్తితో పెళ్లి చేశారు. పోలీసుల కళు ్లగప్పి.. ఇళ్లకు తాళాలు వేసి మరీ వివాహం చేశారు. అనంతరం రంగంలోకి దిగిన పోలీసులు.. ఆ వ్యక్తితో పాటు బాలిక తల్లిదండ్రుల ఆట కట్టించారు. కృష్ణా జిల్లా బాపులపాడు మండలంలోని ఈ ఘటన చోటు చేసుకుంది. 40 ఏళ్లు ఓ వ్యక్తికి అప్పటికే ఒకసారి పెళ్లి అయింది. భార్య దూరం కావడంతో ప్రస్తుతం ఒంటరిగా జీవిస్తున్నాడు. ఈ క్రమంలో మరో వివాహం చేసుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టాడు. అయినా ఎక్కడా సంబంధం దొరకలేదు. చివరికి తన మేన కోడల్ని చేసుకునేందుకు సిద్ధమయ్యాడు. అయితే అతడి మేనకోడలి వయసు 13 ఏళ్లే. 8వ తరగతి చదువుతున్న బాలిక చక్కగా పాఠశాలకు వెళ్తోంది. ఆ వ్యక్తి చేసిన ప్రతిపాదనకు.. బాలిక తల్లిదండ్రులు కూడా అనుమతి ఇచ్చారు. దీంతో వీరిద్దరికి పెళ్లి చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. అయితే ఈ విషయం పోలీసుల దృష్టికి వచ్చింది. దీంతో ఐసీడీఎస్ అధికారులు, మహిళా పోలీసులు రంగంలోకి దిగారు.ఆ వ్యక్తికి ఎకరం పొలం, రెండు సొంతిళ్లు ఉండడంతో.. పెళ్లి తర్వాత ఆస్తిపాస్తులన్నీ తమ కుమార్తె సొంతమవుతాయన్న ఆశతో బాలిక తల్లిదండ్రులు కూడా ఈ పెళ్లికి ఒప్పుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న రెండు కుటుంబాలు.. వారి ఇళ్లకు తాళం వేసి గుట్టుచప్పుడు కాకుండా వేరే ప్రాంతానికి వెళ్లి బాల్య వివాహం చేశాయి. అనంతరం ఏం జరగనట్టు ఇంటికి వచ్చారు. అయితే పోలీసులు వీరిపై నిఘా ఉంచారు. అనంతరం బాలిక ఇంటికి వెళ్లి చూడగా.. ఆమె మెడలో పసుపుతాడు కనిపించింది.

**పోలీసులు వార్నింగ్..**

బాలిక తల్లిదండ్రులు, ఆ వ్యక్తిని పోలీసులు హెచ్చరించారు. చిన్నారి మెడలోంచి తాళి తీయకుంటే కేసు పెడతామని.. రోజు బాలికను బడికి పంపాలని చెప్పారు. అలా చేయకుంటే తమ శైలిలో బుద్ధి చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. భయపడిపోయిన బాలిక తల్లి.. ఆమె మెడలోంచి పసుపుతాడి తీసేసి.. బడికి పంపించింది.18 ఏళ్లు నిండని బాలిక, లేదంటే 21 ఏళ్లు నిండక ముందే యువకుడు పెళ్లి చేసుకుంటే.. అవి బాల్య వివాహాల కిందకు వస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా అక్కడక్కడా ఇలాంటి బాల్యవివాహాలు జరుగుతున్నాయి. పేదరికం, చదువు లేకపోవడం, ఆడపిల్లల భారం దించుకోవాలనుకోవడం.. వంటి కారణాల వల్ల బాల్య వివాహాలు జరుగుతున్నాయి. బాల్య వివాహాలతో అనర్థాలు తప్పవని.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలను రూపొందించాయి. చట్టవిరుద్ధంగా పెళ్లి చేసుకుంటే బాధ్యులకు 2 ఏళ్లు జైలు శిక్ష లేదా రూ. లక్ష జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో రెండు శిక్షలను ఒకేసారి విధించే అవకాశం కూడా ఉంది.

# ఒక్కొక్కరికి నెలకు గౌరవ వేతనం రూ.7,500.. రూ.200 కమిషన్ కూడా.. ప్రభుత్వం ఓకే చెబుతుందా!

అమరావతి : ఏపీలో రేషన్ డీలర్లు ప్రభుత్వం ముందు కొన్ని రిక్వెస్ట్‌లు ఉంచారు. విజయవాడలో రేషన్ డీలర్లు సమావేశం అయ్యారు.. పలు కీలక అంశాలపై చర్చించారు. తమకు కమిషన్, గౌరవ వేతనం పెంచాలని కోరుతున్నారు. ఈఎస్ఐ సౌకర్యం కూడా కల్పించాలి అంటున్నారు. అలాగే తమకు ఖర్చులు పెరుగుతున్నాయని.. పరిస్థితిని అర్థం చేసుకుని తమ వినతులపై సానుకూలంలంగా స్పందించాలని కోరుతున్నారు. త్వరలోనే తమ రిక్వెస్ట్‌లను ప్రభుత్వానికి తెలియజేస్తామ ంటున్నారు రేషన్ డీలర్లు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత కొన్ని నెలలుగా రేషన్ షాపుల్లో సరుకుల్ని పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలోని రేషన్ డోర్ డెలివరీ విధానాన్ని రద్దు చేసి.. రేషన్‌ను షాపుల్లోనే పంపిణీ చేస్తున్నారు. అయితే రేషన్ డీలర్లు ప్రభుత్వానికి కొన్ని రిక్వెస్ట్‌లు చేశారు. రేషన్ డీలర్లకు క్వింటాల్‌కు రూ.200 కమీషన్, రూ.7,500 గౌరవ వేతనం ఇవ్వాలని కోరుతున్నారు. విజయవాడలో జరిగిన రాష్ట్ర రేషన్ డీలర్ల సమావేశంలో రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దివి లీలా మాధవరావు కొన్ని కీలక విషయాలను ప్రస్తావించారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్లకు 2018 తర్వాత



కమీషన్ పెంచలేదని గుర్తు చేశారు లీలా మాధవరావు. రాష్ట్రవ్యాప్తంగా 65 ఏళ్లు పైబడిన వారికి ఇంటింటికీ రేషన్ అందించే ప్రక్రియలో డీలర్ల ఖర్చులు పెరుగుతున్నాయని ఆయన వివరించారు. వాహనాలతో రేషన్ పంపిణీ చేసేటప్పుడు సహాయకుడికి రూ.5వేలు ఇచ్చేవారని.. ఇప్పుడు కూడా అలాగే ఇవ్వాలని కోరారు. అలాగే ఈఎస్ఐ సౌకర్యం, మరణానంతరం రూ.15 వేలు మట్టి ఖర్చుల కింద ఇవ్వాలని కూడా కోరారు. ఈ విషయాలను త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు తమ పరిస్థితిని అర్థం చేసుకుని సానుకూలంగా స్పందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్‌లో అక్రమాలు అరికట్టేందుకు, పారదర్శకత కోసం కీలక నిర్ణయం తీసుకుంది.కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డుల్ని తీసుకొచ్చింది. గత రెండు నెలలుగా ఈ కార్డుల్ని లబ్ధిదారులకు అందజేస్తున్నారు. అలాగే రేషన్ డీలర్ల కూడా కొత్త ఈపోస్ మెషిన్లు అందజేశారు. స్మార్ట్ కార్డుల్ని తీసుకురావడంతో అందుకు తగిన విధంగా కొత్త మెషిన్లు తీసుకొచ్చారు. గంటల కొద్దీ క్యూ లైన్లలో నిలబడాల్సిన పనిలేకుండా.. వేగంగా రేషన్ పంపిణీ చేయొచ్చని చెబుతున్నారు. ఇప్పటికే ఈ కొత్త ఈపోస్ యంత్రాలతో రేషన్ పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికీ కొంతమంది లబ్ధిదారులు కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల్ని తీసుకోలేదు.. వారంతా ఈ నెలాఖరు లోపు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. లేని పక్షంలో ఆ రేషన్ కార్డుల్ని వెనక్కు పంపిస్తామంటున్నారు.

# ఏపీలో ఈవీ వాహనాలు కొనుగోలు చేసినవారికి సూపర్ న్యూస్.. కొత్తగా 500 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని పెంచే దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు రాష్ట్రంలో నేషనల్ హైవేలపై ప్రతి 30 కిలోమీటర్లకు ఒక ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. 'సర్వోటెక్' సంస్థ ఈ విషయంలో కీలక పాత్ర పోషించనుంది. పెట్రోల్ బంకులు, హోటళ్లలో ఈవీ ఛార్జింగ్ కేంద్రాలు రానున్నాయి. కొత్తగా ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసేవారికి ప్రభుత్వం భారీ ప్రోత్సాహకాలు కూడా అందిస్తోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వాడకాన్ని ప్రోత్సహిస్తోంది. ఇటీవలి కాలంలో ఈవీ వాహనాల కొనుగోళ్లు కూడా పెరిగాయి. అయితే ఈవీ వాహనాలను ప్రోత్సహించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది.. నేషనల్ హైవేలపై ప్రతి 30 కిలోమీటర్లకు ఒక ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని నెడ్‌క్యాప్ నిర్ణయించింది. ఈ ప్రణాళికలకు అనుగుణంగా ఢిల్లీకి చెందిన 'సర్వోటెక్' సంస్థ ముందుకు వచ్చింది. ఈ సంస్థ పెట్రోల్ బంకులు, స్టార్ హోటళ్లలో ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది. బైక్‌లు, ఆటోలు, కార్లు, బస్సులకు అవసరమైన ఛార్జింగ్ సౌకర్యాలను కల్పించడానికి నెడ్‌క్యాప్‌తో చర్చలు జరుపుతోంది. ఈ ఛార్జింగ్ కేంద్రాల సామర్థ్యం 30 కిలోవాట్ల నుండి 360 కిలోవాట్ల వరకు ఉంటుంది. అందుబాటులో ఉన్న స్థలం, అక్కడి అవసరాలను బట్టి ఈ సామర్థ్యం నిర్ణయిస్తారు. ఈ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ), ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ నుండి ధ్రువీకరణ తప్పనిసరి. దాదాపు 500 కొత్త ఛార్జింగ్ స్టేషన్లను ఇండియన్ ఆయిల్, హెచ్‌పీ, బీపీసీఎల్ పెట్రోల్ బంకుల్లో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య సరిపోక, ముఖ్యంగా దూర ప్రయాణాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా ఛార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేవారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తారు.ప్రస్తుతం రాష్ట్రంలో 1.8 లక్షల విద్యుత్ వాహనాలకు 601 ఛార్జింగ్ స్టేషన్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ లెక్కన చూస్తే రాష్ట్రంలో ప్రతి 205 కిలోమీటర్లకు ఒక ఛార్జింగ్ స్టేషన్ ఉంది. ఈ కారణంగా లాంగ్ జర్నీలు చేసేవారికి ఛార్జింగ్ సమస్యలు ఎదురవుతున్నాయి. అందుకే కొత్తగా ఛార్జింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం ఛార్జింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేసేందుకు పాటించాల్సిన నిబంధనల్ని కూడా సులభతరం చేసింది. మొదటి 5వేల ఛార్జింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేసేవారికి ఆర్థిక సహాయం అందిస్తారు.. మూలధన పెట్టుబడిలో 25 శాతం వరకు ప్రోత్సాహకంగా ఇస్తారు. అయితే ఈ ప్రోత్సాహం గరిష్టంగా రూ.3 లక్షల వరకు మాత్రమే ఉంటుంది. ఈ ఛార్జింగ్ స్టేషన్‌ల ఏర్పాటుపై క్లారిటీ రావాల్సి ఉంది.

# ఏపీలో రైలు ప్రయాణికులు ఎగిరి గంతేసే వార్త.. ఆ రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు అక్కడా ఆగుతాయి

అమరావతి : రైల్వే శాఖ కీలక ప్రకటన చేసింది. ఏపీ మీదుగా వెళ్లే పలు స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనంగా రెండు స్టేషన్లలో హాల్ట్ కల్పించారు. ప్రకాశం జిల్లా దిగువమెట్ట, నెల్లూరు జిల్లా కావలి స్టేషన్లలో ఈ రైళ్లు ఆగనున్నాయి. అలాగే తిరుచిరాపల్లి-నాందేడ్ మధ్య నడిచే స్పెషల్ రైళ్లు కూడా ఏపీలోని పలు స్టేషన్లలో ఆగుతాయి. ఏపీలో రైలు ప్రయాణికులు ఈ మార్పులను గమనించి టికెట్లు బుక్ చేసుకోవచ్చు.ఏపీ మీదుగా నడుస్తున్న పలు స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు రైల్వేశాఖ అధికారులు మరో రెండు స్టేషన్‌లలో హాల్ట్ కల్పించారు. ఈ మేరకు రైల్వే అధికారులు కీలక ప్రకటన చేశారు. చర్లపల్లి-తిరుపతి-చర్లపల్లి (07001/07002) వీక్లీ స్పెషల్ రైలు ఈ నెల 19 (19-11-2025) నుంచి ఈ నెల 26 (26-11-2025) వరకు ప్రకాశం జిల్లా దిగువమెట్ట రైల్వే స్టేషన్‌లో ఆగుతుంది. చర్లపల్లి నుంచి తిరుపతి వెళ్లే రైలు (07001/ ప్రతి బుధవారం) ఉదయం 4.30 గంటలకు దిగువమెట్టలో ఆగుతుంది.. 4.32 బయల్దేరుతుందని రైల్వేశాఖ అధికారులు తెలిపారు. తిరుపతి నుంచి చర్లపల్లి వెళ్లే రైలు (07002/ ప్రతి గురువారం) రాత్రి 23.20 గంటలకు (11 గంటల 20 నిమిషాలకు) ఆగుతుందని ప్రకటనలో చెప్పారు.చర్లపల్లి-కొల్లాం-చర్లపల్లి వీక్లీ స్పెషల్ రైలు



(07107/07108) వీక్లీ స్పెషల్ రైలు నెల్లూరు జిల్లా కావలి రైల్వే స్టేషన్‌లో ఆగనుంది. చర్లపల్లి నుంచి కొల్లాం వెళ్లే రైలు (07107/ ప్రతి సోమవారం) ఈ నెల 24, డిసెంబర్ 1, డిసెంబర్ 8, డిసెంబర్ 15, డిసెంబర్ 22, డిసెంబర్ 29, జనవరి 5, జనవరి 12, జనవరి 19 తేదీల్లో కావలి రైల్వే స్టేషన్‌లో రాత్రి 21.23 గంటలకు ఆగుతుంది. కొల్లాం నుంచి చర్లపల్లి వెళ్లే రైలు (07108/ ప్రతి బుధవారం) ఈ నెల 26, డిసెంబర్ 3, డిసెంబర్ 10, డిసెంబర్ 17, డిసెంబర్ 24, డిసెంబర్ 31, జనవరి 7, జనవరి 14, జనవరి 21 తేదీల్లో కావలి రైల్వే స్టేషన్‌లో రాత్రి 12 .33 గంటలకు ఆగుతుంది. రైలు ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచిస్తున్నారు.మరోవైపు తమిళనాడులోని తిరుచిరాపల్లి నుంచి మహారాష్ట్ర నాందెడ్ వరకు స్పెషల్ రైళ్లు ( 07615/07616) నడుస్తున్నాయి. నవంబర్ 18 నుంచి డిసెంబర్ 31 వరకు ఈ రైళ్లు నడుస్తాయి. ప్రతి మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఈ రైలు (07615) నాందేడ్ నుంచి బయల్దేరి బుధవారం సాయంత్రం 6 గంటలకు తిరుచిరాపల్లి చేరుకుంటుంది. ప్రతి బుధవారం రాత్రి 9 గంటలకు తిరుగు ప్రయాణంలో ఈ రైలు (07616) గురువారం రాత్రి 11 గంటలకు నాందెడ్ చేరుకుంటుంది. ఈ రైళ్లు ఏపీలోని నడికుడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, పాకాల రైల్వే స్టేషన్‌లలో ఆగుతాయి. రైలు ఈ ప్రయాణికులు ఈ రైళ్ల రాకపోకల్ని గమనించి టికెట్లు బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. వచ్చే రెండు నెలలు కూడా మరికొన్ని ప్రత్యేక రైళ్లను నడిపే అవకాశం ఉందంటున్నారు అధికారులు.

# కొడాలి నాని, వంశీపై జగన్ సీరియస్ ? తాజా అల్టిమేటం..!



అమరావతి : ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఓ రేంజ్ లో హవా చెలాయించిన మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై తాజాగా పార్టీ అధినేత వైఎస్ జగన్ సీరియస్ అయ్యారు. అంతే కాదు వారికి పార్టీలో కొనసాగుతారో లేదో చూసుకోవాలని కూడా అల్టిమేటం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం వైసీపీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఒకప్పుడు ఉమ్మడి కృష్ణా జిల్లాలో చక్రం తిప్పిన వీరిద్దరిపై జగన్ ఎందుకు సీరియస్ అయ్యారో ఓసారి చూద్దాం..ఒకప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ ను టార్గెట్ చేస్తూ చెలరేగిపోయిన వల్లభనేని వంశీ, కొడాలి నానికి కూటమి సర్కార్ అధికారంలోకి రాగానే చుక్కలు కనిపిస్తున్నాయి. వంశీని ఇప్పటికే పలు కేసుల్లో అరెస్టు చేసి వేధించిన కూటమి సర్కార్ ఆయన అనారోగ్యం పాలవ్వడంతో వదిలేసినట్లు కనిపిస్తోంది. అలాగే కొడాలి నాని కూడా గుండె ఆపరేషన్ చేయించుకుని హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్నారు. వంశీ కూడా అక్కడే ఉంటున్నారు.ఈ నేపథ్యంలో వీరిద్దరి నియోజకవర్గాలు గుడివాడ, గన్నవరంలో వైసీపీ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా తయారవుతోంది. ముఖ్యంగా కూటమి సర్కార్ లో టీడీపీ ఎమ్మెల్యేలు దూకుడుగా వ్యవహరిస్తుండగా.. అదే నియోజకవర్గాలకు చెందిన కొడాలి, వంశీ ఇద్దరు మాత్రం హైదరాబాద్ కే పరిమితమవుతున్నారు. దీనిపైనే జగన్ వీరిద్దరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర స్థాయిలో ఎన్నో కార్యక్రమాలకు పిలుపునిస్తున్నా గుడివాడ, గన్నవరంలో మాత్రం వాటిని నిర్వహించే వారు కరువయ్యారు. దీంతో పార్టీలో ఉంటారా లేక వేరే వారిని చూసుకోమంటారా అని జగన్ డెడ్ లైన్ ఇచ్చేసినట్లు తెలుస్తోంది. తాజాగా జగన్ వీరిద్దరితో పాటు మొత్తం 20 మంది నేతల్ని తాడేపల్లికి పిలిపించి మాట్లాడారు. ఇందులో కొడాలి, వంశీతో పాటు మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, సింహాద్రి రమేశ్, వరికూటి అశోక్ కుమార్, కొఠారు అబ్బయ్య చౌదరి వంటి వారు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా కూటమి సర్కార్ పెడుతున్న కేసుల భయంతో నియోజకవర్గాలకు దూరంగా ఉండటమూ లేక అక్కడే ఉండి సైలెంట్ గా ఉండటమూ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో వీరు యాక్టివ్ కాకపోతే కొత్త ఇన్ ఛార్జ్ లను నియమించుకునేందుకు జగన్ అడుగులు వేస్తున్నట్లు సమాచారం.

# పోలీసులకు ఛాలెంజ్ విసురుతున్న పైరసీ మాఫియా!




హైదరాబాద్: ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్ అయిన క్రమంలో ఆన్లైన్ పైరసీకి చెక్ పడిందని అందరూ భావించారు. అయితే ఒకడు పోతే ఇంకొకడు అన్నట్టు ఇమ్మడి రవి అరెస్టు తర్వాత ఐ బొమ్మ ప్లేస్ లో ఐ బొమ్మ వన్ అనే మరో వెబ్సైట్ తెరపైకి వచ్చింది. ఆన్లైన్ పైరసీ ప్రపంచంలో కొత్తగా వచ్చిన ఐ బొమ్మ వన్ సరికొత్త పైరేటెడ్ సినిమాలతో ప్రత్యక్షమైంది.ఐ బొమ్మ ఎకో సిస్టంలో సుమారు 65 మిర్రర్ వెబ్సైట్లు ఉన్నాయని పోలీసులు వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా తెరపైకి వచ్చిన ఐ బొమ్మ వన్ కూడా ఆ మిర్రర్ వెబ్సైట్లో ఒకటి కావచ్చని భావిస్తున్నారు. గతంలో ఐ బొమ్మ, బప్పం వంటి పైరసీ వెబ్సైట్లో నడిపించిన ఇమ్మడి రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్న తర్వాత ఈ కొత్త వెబ్సైట్ వెలుగులోకి రావడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.మొత్తంగా ప్రస్తుతం ఐ బొమ్మ వన్ పైరసీ మాఫియాను ఆపలేము అనే అభిప్రాయాన్ని కలిగిస్తోంది. ఇక ఈ పరిణామాల నేపథ్యంలో మూవీ రూల్జ్, తమిళ్ ఎం వి వంటి ఇతర పైరసీ సైట్ల పైన కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ పెరుగుతోంది. ఇదిలా ఉంటే ఐ బొమ్మ నిర్వాహకుడు, చాలా తెలివిగల పాడైన ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన పోలీసులు ఈ కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.ఈ మాఫియాలో ఇమ్మడి రవితో పాటు ఉన్నవారెవరు అనే అంశంపైన లోతుగా దర్యాప్తు ఇమ్మడి రవి సెల్ ఫోన్ లో అందుకు సంబంధించిన ఎటువంటి సమాచారం లేకపోవడంతో అతని తెలివితేటలకు ఆశ్చర్యపడుతున్నారు. ప్రతి రెండునెలలకు ఒక దేశం చుట్టివచ్చే ఇమ్మడి రవి కూకట్పల్లిలోని తన ఇంటికి వచ్చేవాడిని పోలీసులు గుర్తించారు. తన రహస్యాలు బయటపడకుండా ఉండడం కోసం, మనుషులపైన నమ్మకం లేకపోవడంతో ఇమ్మడి రవి ఎవరిని పనిలో పెట్టుకోలేదని సమాచారం. రవి సెల్ ఫోన్ మొత్తంలో ఫుడ్ డెలివరీ బాయ్స్ నెంబర్లు మాత్రమే ఉండడం పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు మరింత లోతుగా కొనసాగుతోంది. ఇక ఇదే సమయంలో ఐ బొమ్మ వన్ ప్రత్యక్షం కావడం పోలీసులకు పెద్ద సవాలుగా మారింది. సినీ వర్గాలలోను ప్రస్తుతం ఐ బొమ్మ వన్ పైన చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఇమ్మడి రవిని సపోర్ట్ చేసిన చాలామంది నెటిజన్లు ఐ బొమ్మ వన్ విషయంలో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ వ్యవహారం ముందు ముందు మరే మలుపు తిరుగుతుంది అనేది వేచి చూడాలి.

# 10 రోజుల పాటు అలిపిరి శ్రీనివాస టికెట్లు రద్దు

అమరావతి :వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమలలో శ్రీవారి భక్తులకు కల్పించాల్సిన ఉత్తర ద్వార దర్శనాలపై తిరుమల తిరుపతి దేవస్థానం పలు కీలక నిర్ణయాలను తీసుకుంటోంది. దీనికోసం ఇటీవలే టీటీడీ పాలక మండలి అత్యవసరంగా సమావేశమైంది కూడా. డిసెంబర్ 30 నుండి 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలను కల్పించాలని నిర్ణయించింది. ఉత్తర ద్వార దర్శనంలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తీర్మానించింది.వైకుంఠ ద్వారం ఏర్పాటైన మొదటి మూడు రోజులు 300 రూపాయలు, శ్రీవాణి కోటా టికెట్ల దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. జనవరి 2 వ తేది నుండి 8వ తేది వరకు రోజుకు రూ.300 దర్శన టిక్కెట్లు- 15,000, శ్రీవాణి దర్శన టికెట్లు- 1,000 రెగ్యూలర్ పద్ధతిలో టీటీడీ మంజూరు చేయనుంది. ఇందులో కూడా మొదటి మూడు రోజులకు ఈ- డిప్ ద్వారా టికెట్ల కేటాయింపు ఉంటుంది. ఈ నెల 27 నుండి డిసెంబర్ 1వ తేది వరకు దర్శన టోకెన్ల రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించింది. డిసెంబర్ 2వ తేదీన డిప్ ద్వారా ఎంపికైన వారికి టోకెన్లను



కేటాయిస్తారు.టీటీడీ వెబ్ సైట్, యాప్, వాట్సాప్ ద్వారా పారదర్శకంగా టోకెన్ల జారీ, రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉంటుంది. జనవరి 6, 7, 8 తేదీల్లో తిరుమల, తిరుపతి స్థానికులకు రోజుకు 5,000 టోకెన్లు మంజూరు చేస్తుంది టీటీడీ. ఆన్ లైన్ లో ముందు బుక్ చేసుకున్న వారికి ముందు ప్రాతిపదికన టోకెన్లు అందుతాయి. 10 రోజుల పాటు ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా మిగిలిన అన్ని రకాల ప్రివిలేజ్ దర్శనాలు రద్దయ్యాయి.ఈ క్రమంలో తాజాగా మరో టికెట్లు కూడా రద్దయ్యాయి. అలిపిరిలో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం టికెట్లను రద్దు చేస్తూ టీటీడీ తాజా నిర్ణయాన్ని తీసుకుంది. మొత్తం 10 రోజుల పాటు అంటే డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు ఈ విశేష హోమం టికెట్లు భక్తులకు అందుబాటులో ఉండబోవు.అలిపిరి వద్ద శ్రీనివాస దివ్యానుగ్రహ హోమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీని టికెట్ ధర 1,600 రూపాయలు. ఒక్కో టికెట్ పై ఇద్దరు ఈ హోమంలో పాల్గొనవచ్చు. వారికి శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ లభిస్తుంది. దర్శనాన్ని విడిగా బుక్ చేసుకోవలసిన అవసరం లేదు. టికెట్లు పొందిన వాళ్లు ఉదయం 8:30 గంటలకు రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. హోమం 9 గంటలకు ఆరంభమవుతుంది. రెండు నుంచి రెండున్నర గంటల పాటు కొనసాగుతుంది.


# కేటీఆర్‌కు బిగ్‌షాక్, విచారణకు గవర్నర్ అనుమతి - ఇక నెక్స్ట్..!!



హైదరాబాద్: మాజీ మంత్రి కేటీఆర్ కు బిగ్ షాక్. ఫార్ములా ఈ-రేసు కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించడానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపారు. నిధుల దుర్వినియోగం పై విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఏసీబీ త్వరలో కేటీఆర్‌పై అభియోగాలు నమోదు చేయనుంది. విచారణ తర్వాత చార్జ్‌షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. దీంతో, ఇప్పుడు ఈ కేసులో కేటీఆర్ పై తదుపరి చర్యల పై ఉత్కంఠ కొనసాగుతోంది. కేటీఆర్ కు ఉచ్చు బిగుస్తోంది. ఫార్ములా ఈ రేసు కేసులో విచారణకు గవర్నర్ అనుమతి ఇచ్చారు. కేటీఆర్ పైన నిధుల దుర్వినియోగం కేసులో ఏసీబీ ఇప్పటికే నాలుగు సార్లు విచారణ చేసింది. కాగా, కేటీఆర్ ప్రజాప్రతినిధిగా ఉన్నందున ఆయనపై చర్యలకు గవర్నర్ అనుమతి కోరుతూ ఇటీవల ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖపై గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సానుకూలంగా స్పందిస్తూ కేటీఆర్‌పై విచారణకు అనుమతి ఇచ్చారు. ఈ ఫార్ములా ఈ కార్ రేసు కోసం స్పాన్సర్‌షిప్ చేసిన సంస్థ నుంచి.. ఈ రేస్ నిర్వహించిన సంస్థకు రూ.44 కోట్లు చెల్లింపులు జరిగినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. దానికి బదులుగా ఆ స్పాన్సర్‌షిప్ సంస్థ నుంచి రూ.44 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్‌ను బీఆర్ఎస్ తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే విజిలెన్స్ కమిషన్ నివేదిక విచారణలో కీలకంగా మారింది.ఫార్ములా ఈ కేసులో క్విడ్ ప్రో కో జరిగినట్లు ఏసీబీ నిర్ధారించింది. ఈ కేసులో తదుపరి చర్యల కోసం గవర్నర్ అనుమతి కోరింది. తాజాగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం సమయంలోనూ సీఎం రేవంత్ ఈ కేసు అంశాన్ని ప్రస్తావించారు. తాను కేటీఆర్ ను అరెస్ట్ చేయాలనకున్నానని.. కాగా, గవర్నర్ నుంచి అనుమతి రాలేదని చెప్పుకొచ్చారు. అయితే, కేటీఆర్ మాత్రం తాను హైదరాబాద్ బ్రాండ్ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నానని వివరణ ఇచ్చారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని.. తనను అరెస్ట్ చేయాలని అనుకుంటే తాను సిద్ధమేనని స్పష్టం చేసారు. ఇప్పుడు గవర్నర్ ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ విచారణ.. ఛార్జ్ షీట్ కు అనుమతి ఇవ్వటంతో నెక్స్ట్ స్టెప్ ఏంటనేది రాజకీయంగా ఉత్కంఠ కొనసాగుతోంది.

# అమరావతి రైతులకు భారీ ఊరట..! రిటర్నబుల్ ప్లాట్లకు త్వరలో..!

అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రైతులు కొంతకాలంగా తమ సమస్యలు తీరడం లేదని ఆందోళనలు చేస్తున్నారు. ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకుంటే ఏడాదిన్నర అవుతున్నా అమరావతిలో తమ సమస్యలు తీరడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు డిమాండ్ చేస్తున్న ఓ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపింది. ఈ మేరకు అధికారులకు మున్సిపల్ మంత్రి నారాయణ కీలక ఆదేశాలు ఇచ్చారు.రాష్ట్ర రాజధానిగా అమరావతిని గతంలో టీడీపీ ప్రభుత్వం ఎంపిక చేసిన తర్వాత భూములిచ్చిన రైతులకు ఇచ్చిన హామీ మేరకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వడం ప్రారంభించారు. రైతులకు ఎక్కడ ప్లాట్లు ఇస్తున్నారో చూపించి వాటికి సరిహద్దు రాళ్లు కూడా వేయించారు. అయితే ఈ ప్రక్రియ పూర్తి కాకుండానే రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, అప్పట్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ సర్కార్ రిటర్నబుల్ ప్లాట్ల వ్యవహారాన్ని నిర్లక్ష్యం చేయడంతో సరిహద్దు రాళ్లు కూడా కుంగిపోయాయి.దీంతో తమ ప్లాట్లు ఎక్కడున్నాయో, ఎంత హద్దులో ఉన్నాయో తెలియక అమరావతి రైతులు ఆందోళన చెందడం ప్రారంభించారు. గతేడాది కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా గతంలో అమరావతి రైతులకు ఇవ్వాల్సిన రిటర్నబుల్ ఫ్లాట్లను వారికి పూర్తి స్థాయిలో పంపిణీ చేయడంతో పాటు రిజిస్ట్రేషన్లు చేయించడం, ఇతర సమస్యలు తీర్చడంపై దృష్టిపెట్టారు.ఇదే క్రమంలో తమకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్ లలో వేసిన సరిహద్దు రాళ్ళు వివిధ కారణాలతో తొలగిపోయినట్లు మంత్రి నారాయణ దృష్టికి రైతులు తీసుకొచ్చారు. దీంతో మున్సిపల్ మంత్రి నారాయణ ఆదేశాలతో వచ్చే నెల 15వ తేదీ నుంచి హద్దు రాళ్లు లేని ప్లాట్ల కు పెగ్ మార్క్ వేసి హద్దు రాళ్లు వేయాలని సీఆర్డీయే నిర్ణయించింది. మూడు నెలల్లోగా రైతుల ప్లాట్ లలో



సరిహద్దు రాళ్ళు వేయడం పూర్తి చేయాలని అధికా రులు నిర్ణయించారు. దీంతో రైతుల సమస్య తీరబోతోంది.

# టీజీఎస్ఆర్టీసీ కొత్త ప్రయోగం.. ఇక నుంచి బస్సుల్లో అలాంటి ప్రయాణాలు కుదరవు..!

హైదరాబాద్: బస్సుల్లో ఫుట్‌బోర్డు ప్రయాణాలకు చెక్ పెట్టేందుకు టీజీఎస్ఆర్టీసీ కొత్త ఎలక్ట్రిక్ బస్సుల్లో హైడ్రాలిక్ ఆటోమేటిక్ డోర్లు తెచ్చింది. బస్సు ఆగితేనే డోర్లు తెరుచుకుంటాయి, కదులుతుంటే ఆటోమేటిక్‌గా మూసుకుంటా యి. ముఖ్యంగా విద్యార్థుల భద్రత కోసం ఈ వినూత్న మార్పులు చేశారు. ఈ కొత్త బస్సులు ప్రమాదాలను తగ్గించి, ప్రయాణాన్ని సురక్షితంగా మారుస్తాయని అధికారులు ఆశిస్తున్నారు.బస్సుల్లో ఫుట్‌బోర్డు ప్రయాణాలు, కదులుతున్న బస్సుల నుంచి దిగడం వంటి ప్రమాదకర విన్యాసాలకు అడ్డుకట్ట వేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వినూత్న మార్పులు చేపట్టింది. ప్రయాణికుల, ముఖ్యంగా విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ బస్సుల్లో అత్యాధునిక హైడ్రాలిక్ ఆటోమెటిక్ డోర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. స్టేజీ వద్ద బస్సు పూర్తిగా ఆగినప్పుడు మాత్రమే ఈ డోర్లు తెరుచుకుంటాయి. బస్సు కదులుతున్నప్పుడు లేదా వేగంగా ఉన్నప్పుడు ఇవి ఆటోమెటిక్‌గా మూసుకుని లాక్ అవుతాయి. దీనివల్ల ప్రయాణికులు పరిగెత్తుకుంటూ వచ్చి బస్సు ఎక్కడం, కదులుతున్న బస్సు నుంచి దిగిపోవడం లేదా ఫుట్‌బోర్డుపై వేలాడటం కుదరదు. ఈ వ్యవస్థ విమానాశ్రయ బస్సులు (ఏసీ ఇంద్ర), హైఎండ్ డీలక్స్ బస్సుల్లో ఉండే సాంకేతికత తరహాలో పనిచేస్తుంది.నగరంలో



జరిగిన ప్రమాదాలపై ఆర్టీసీ అధికారులు లోతుగా అధ్యయనం చేశారు. ఎక్కువ ప్రమాదాలు ఫుట్‌బోర్డు ప్రయాణాల వల్లే జరుగుతున్నాయని గుర్తించిన అధికారులు, ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న మార్గాలపై దృష్టి సారించారు. ప్రయోగాత్మకంగా హయత్‌నగర్-2 డిపో పరిధిలో 45 'గ్రీన్ మెట్రో ఎక్స్‌ప్రెస్' ఎలక్ట్రిక్ బస్సులను సిద్ధం చేశారు. ప్రస్తుతం 10 బస్సులు ఇప్పటికే రోడ్డెక్కాయి. ముఖ్యంగా విద్యార్థులు అధికంగా ప్రయాణించే హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం మార్గాల్లో ఈ హైడ్రాలిక్ డోర్ వ్యవస్థ ఉన్న బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. హకీంపేట కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న డ్రైవర్లు రాగానే.. మిగిలిన 35 బస్సులు కూడా త్వరలో తిరగనున్నాయి. డిసెంబరు నాటికి మరిన్ని ఈ-బస్సులు ఈ మార్గాల్లో అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.ఈ కొత్త ఎలక్ట్రిక్ బస్సులు ఒక్కొక్కటి సుమారు 60 మంది ప్రయాణికులు సౌకర్యవంతంగా కూర్చుని లేదా నిలబడి ప్రయాణించేలా రూపొందించబడ్డాయి. వీటి ద్వారా ఆక్యుపెన్సీ పెరుగుతుందని డిపో అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. మేడ్చల్ %-% సికింద్రాబాద్, సికింద్రాబాద్ %-% దిల్?సుఖ్?నగర్, సికింద్రాబాద్ %-% ఉప్పల్, కోఠి %-% రామంతాపూర్, మెహిదీపట్నం %-% ఆరాంఘర్, ఎల్బీనగర్ %-% ఇబ్రహీంపట్నం, ఉప్పల్ %-% ఘట్‌కేసర్ మార్గాల్లో విద్యార్థులు భారీ సంఖ్యలో రాకపోకలు సాగిస్తారు. కాబట్టి ఇక్కడ ఈ కొత్త బస్సులను అత్యధిక సంఖ్యలో ప్రవేశపెట్టడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా అరికట్టవచ్చునని అధికారులు భావిస్తున్నారు. ఈ కొత్త భద్రతా చర్యల వల్ల ఫుట్‌బోర్డు ప్రమాదాలు తగ్గుతాయని.. ప్రయాణం సురక్షితంగా మారుతుందని ఆర్టీసీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# Bihar Assembly Speaker Likely to Be BJP's Prem Kumar, JD(U) Gets Deputy Role




The NDA partners have reached an agreement regarding the Bihar Assembly Speaker's position, with BJP's Prem Kumar likely to be appointed. Nitish Kumar is set to become the Chief Minister of Bihar for the tenth time, with the swearing-in ceremony scheduled for 11:30 am on Thursday. The final list of leaders taking oath is yet to be confirmed, but around 18 leaders are expected to participate, possibly including two deputy chief ministers.In the previous assembly, BJP's Nand Kishore Yadav served as Speaker, while JD(U)'s Narendra Narayan Yadav held the Deputy Speaker position. The BJP and JD(U) have been negotiating key portfolios and the Speaker role ahead of their legislative meetings. Sources indicate that a consensus was reached after a three-hour NDA meeting.The Deputy Speaker's role is anticipated to go to JD(U). On their side, several senior leaders are under consideration for ministerial positions. Names being discussed include Bijendra Prasad Yadav, Vijay Kumar Choudhary, Shrawan Kumar, Sunil Kumar, Lesi Singh, Sheila Mandal, Madan Sahni, Ratnesh Sada, Mohammad Zama Khan, Jayant Raj, Umesh Singh Kushwaha, and Ashok Chowdhary.Other potential JD(U) inductees are Rahul Kumar Singh, Sudhanshu Shekhar, Kaladhar Prasad Mandal, and Panna Lal Singh Patel. Meanwhile, BJP insiders suggest that most ministers from the outgoing Cabinet will be retained while introducing three new faces. Those expected to continue include Samrat Choudhary and Prem Kumar.BJP plans to retain ministers like Mangal Pandey and Vijay Kumar Sinha while considering new entrants such as former IPS officer Anand Mishra and Rana Randhir. Gayatri Devi and Vijay Kumar Khemka are also potential new additions. From NDA allies, Raju Tiwary of LJP (RV), Santosh Suman of HAM(S), and Snehlata Kushwaha of RLM are in discussions.The oath-taking ceremony for the new NDA government will take place at Patna's historic Gandhi Maidan on November 20. This event marks another significant milestone in Bihar's political landscape as Nitish Kumar continues his long-standing leadership journey.

# Sundar Pichai Discusses AI's Potential To Reshape CEO Roles And Employment Landscape



Sundar Pichai, CEO of Alphabet Inc. and Google, believes that Artificial Intelligence (AI) might not only replace jobs but could also take over roles like his own. In a BBC interview, Pichai was asked if AI could threaten all jobs, including his position as CEO. With a slight smile, he remarked, "I think what a CEO does is maybe one of the easier things, maybe for an AI to do one day."Reflecting on past statements, Pichai reiterated that AI is the most significant technology humanity has ever developed and holds immense potential for benefits. However, he acknowledged that society would need to navigate through disruptions caused by this technology. He emphasised that while some jobs may be eliminated by AI, others will evolve and transition, necessitating adaptation from people.Pichai highlighted that AI will create new opportunities similar to how YouTube enabled content creation for many. He stressed the importance of adapting to these changes and urged the next generation to embrace AI. "People who adopt and adapt to AI will do better," he stated. Regardless of profession, whether teaching or medicine, learning to use AI tools will enhance performance in those fields.The conversation around AI replacing CEOs isn't limited to Pichai's views. OpenAI CEO Sam Altman expressed enthusiasm about the possibility of AI performing his job better than him someday. Similarly, Klarna's CEO Sebastian Siemiatkowski shared on X that AI could handle all jobs, including his own.A survey by edX revealed that 49% of 500 chief executives believe most or all of their job functions should be automated by AI. However, not all CEOs share this sentiment. Nvidia CEO Jensen Huang disagreed with the notion that AI could replace his role or workers on a large scale anytime soon.Huang argued that while AI might perform certain tasks significantly better than humans, it currently lacks the capability to fully replicate human roles. He stated firmly that "AI has no possibility of doing what we do" at present.The discussion around AI's impact on employment continues as leaders in technology express differing opinions on its potential to automate executive roles and other professions.

# MP Judicial Officers To Retire At 61: Supreme Court Issues Major Interim Order



The Supreme Court has issued a significant interim order raising the retirement age of judicial officers in Madhya Pradesh from 60 to 61 years, bringing their superannuation limit closer to other state employees. The bench, led by Chief Justice B R Gavai along with Justices Prasanna B Varale and K Vinod Chandran, noted that the move aligns with a similar decision earlier taken by the Telangana High Court.During the hearing, the court questioned why Madhya Pradesh judicial officers should be denied the benefit when the state government had already indicated its willingness to implement the change. The bench observed that both judicial officers and other state government employees are paid from the same public exchequer, yet the latter presently retire at the age of 62.The court also pointed out the existing one-year difference between the retirement ages of high court judges and district court judges. While high court judges superannuate at 62, the revised retirement age for district court judges in Madhya Pradesh will now be 61.During the proceedings, senior advocate Gopal Sankaranarayanan, representing the Madhya Pradesh High Court, opposed the request to increase the retirement age for district court judges. Earlier, on October 27, the Supreme Court had sought responses from the Madhya Pradesh government and the high court registry over the challenge to the refusal to raise the retirement age from 60 to 61.In a previous observation on May 26, a bench headed by Chief Justice B R Gavai had stated that there was no legal hurdle in enhancing the retirement age of judicial officers in Madhya Pradesh to 61 years.

# How Ibomma Ravi Operated Website? Police Investigate




Immadi Ravi, who operated the biggest Telugu film piracy website Ibomma has been arrested by Hyderabad police and he is currently being investigated. In this context, several crucial details regarding the investigation are being established now.The remand report clearly states that ImmadI Ravi is the main person behind the iBomma piracy network. Cybercrime police collected solid technical evidence that directly connected him to the website.During questioning, Ravi accepted his crime and explained how he created and operated multiple piracy websites for movies. Police said that Ravi used different domains and servers to hide his identity, but the technical trail finally exposed him.The investigation became stronger after police received support from the Public Domain Registry. Through this, officers traced details of several domains registered by Ravi.According to the report, he created 17 websites under the names "iBomma" and "Bappam." He also set up two special "traffic domains" to divert users from piracy sites to betting websites. This helped him earn money through advertisements and illegal promotions.Police mentioned that these two traffic domains played a key role in catching him. When officers tracked the movement of data from these domains, they found direct links to Ravi's systems and online activities. This evidence helped them confirm his involvement and arrest him. The remand report says the entire piracy network, its operations, and money flow were explained by Ravi himself during the investigation.

# For the Nth Time, Trump Claims Credit For Ind-Pak War




The United States president Donald Trump has started to make it a habit of speak about the warring situation between India and Pakistan. He frequently claims credit for stopping the India Pakistan war that was brewing back in the day.Donald Trump on Tuesday reiterated his earlier claim that he personally intervened to stop a potential war between India and Pakistan. He made this statement while addressing a bilateral meeting with the Saudi Crown Prince.Trump suggested that his involvement prevented a dangerous escalation at a crucial moment, though he did not provide new details or context about when or how this intervention took place.This is not the first time Trump has made such remarks. During his tenure as President, he frequently said that India and Pakistan were on the brink of a major conflict and that his administration's diplomatic efforts helped deescalate the situation.His comments usually referenced periods of high tension, including the aftermath of the 2019 Pulwama attack and the Balakot air strikes. However, officials from both countries have rarely acknowledged any such direct role played by the United States.Trump's latest statement has again sparked discussion, especially given the sensitive nature of India Pakistan relations. His remarks also highlight his continued interest in showcasing his foreign policy interventions, even after leaving office.

# 8-month Pregnant Indian Woman Killed In Australia




The number of shocking fatal crimes against the Indian community abroad have been on a constant rise and we have witnessed another one incident involving a pregnant Indian woman who was killed in Australia.A heartbreaking incident in Sydney has taken the life of 33-year-old Samanvitha Dhareshwar, an Indian-origin woman who was eight months pregnant. She was out on an evening walk with her husband and their young son in Hornsby when the accident happened.A Kia car had slowed down to let the family cross the road, but a speeding BMW crashed into the Kia from behind. The impact pushed the Kia forward, hitting Samanvitha as she stepped near the entrance of a car park.She suffered severe injuries and was immediately taken to Westmead Hospital, but doctors could not save her or her unborn baby. Her sudden death has shocked both her local community in Sydney and her family in India.The BMW driver, 19-year-old Aaron Papazoglu, who held a provisional licence, was later arrested at his home. He now faces several serious charges, including dangerous driving causing death, negligent driving causing death, and causing the loss of a fetus. The court denied him bail due to the seriousness of the case.Samanvitha worked as an IT systems analyst and was known as a friendly and hardworking person. Her tragic death has sparked discussions about road safety and reckless driving in New South Wales.

# F1 Visa Holders Beware, US State Warns!





It has become nearly impossible to estimate the decisions that are being taken by the Donald Trump administration in the United States. It has reached a point where the administration itself is confused about the travel patterns and advising Visa holders against international travel.The University of Florida has issued a strong advisory asking F1 students to avoid international travel unless it is absolutely necessary. This alert comes at a time when the U.S. government is considering major changes to the current Duration of Status system, which allows students to stay in the country as long as they maintain valid academic status.The proposed change would replace this with a fixed four year limit on the F1 visa, creating uncertainty for students who might cross that timeline during travel.Because the rule is still under discussion and not yet finalized, there is confusion about how travel and re entry might be affected if the policy suddenly shifts.Students who exceed the allowed duration in the future may be required to apply for extensions, face delays or encounter problems at the port of entry. This unpredictability is the main concern behind the University of Florida's warning.The university wants students to avoid unnecessary risk, especially those who are already close to completing four years on their visa. While nothing has officially changed yet, the uncertainty alone is enough to cause anxiety among international students. The advisory encourages them to stay cautious, stay informed and travel only if essential.

# Actress Death Case: SC Reserves Judgement!



The Supreme Court of India has reserved the judgement on the much anticipated actress Pratyusha death case and here's a look into the series of events.The Supreme Court has reserved its judgment in the long and emotionally charged Pratyusha death case. The case dates back to 2002, when young Telugu actress Pratyusha died after consuming a poisonous substance.Her boy friend Siddhartha Reddy was with her at the time and was later accused of abetting her suicide. He challenged the conviction, while Pratyusha's mother filed an appeal seeking a harsher punishment, insisting that her daughter did not take her own life but was murdered. Medical reports from that time concluded that Pratyusha died due to organophosphate poisoning mixed in a soft drink. There were no signs of suffocation or physical assault, leading investigators to treat it as a suicide.Siddhartha was initially sentenced to five years in prison. Later, the High Court reduced his jail time to two years while increasing the monetary penalty. Both sides were unhappy with the outcome and approached the Supreme Court.Now, after years of legal battles, the Supreme Court has completed hearings and reserved its verdict. The final judgment is expected to bring clarity to a case that has remained controversial for more than two decades. Pratyusha's mother continues her fight, hoping for justice for her daughter.







# డిఫెండింగ్ ఛాంపియన్‌కు షాక్! సెమీస్ ఇండియా ఫైట్ ఫిక్స్!



ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025 టోర్నమెంట్ నుంచి డిఫెండింగ్ ఛాంపియన్ ఆఫ్ఘనిస్తాన్ జట్టు నిష్క్రమించింది. ఈ సారి ఆ జట్టుకు సెమీ-ఫైనల్లో కూడా స్థానం దక్కలేదు. గ్రూప్ రౌండ్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు మూడో స్థానంలో నిలిచింది. గ్రూప్-ఏ నుంచి పాకిస్తాన్, భారత్ సెమీ-ఫైనల్లోకి ప్రవేశించగా.. గ్రూప్-బి నుంచి బంగ్లాదేశ్, శ్రీలంక జట్లు సెమీస్‌లో చోటు దక్కించుకున్నాయి. ఆఫ్ఘనిస్తాన్‌కు శ్రీలంక, బంగ్లాదేశ్‌తో సమానమైన పాయింట్లు ఉన్నప్పటికీ.. తక్కువ నెట్ రన్ రేట్ కారణంగా జట్టు టోర్నమెంట్ నుంచి వైదొలగాల్సి వచ్చింది.ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ మొదటి సెమీస్ మ్యాచ్‌లో ఇండియా-ఎ జట్టు బరిలోకి దిగనుంది. ఈ జట్టు బంగ్లాదేశ్-ఎ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ నవంబర్ 21న భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుంది. ఇండియా-ఎ తమ గ్రూప్‌లో రెండో స్థానంలో నిలిచింది. పాకిస్తాన్‌పై ఓటమి చవిచూసినప్పటికీ.. యూఏఈ, ఒమన్‌లపై తమ మ్యాచ్‌లను గెలుచుకుంది. బంగ్లాదేశ్ తమ గ్రూప్‌లో మొదటి స్థానంలో నిలిచింది. బంగ్లాదేశ్ జట్టు ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్‌లను ఓడించింది. అయితే శ్రీలంక చేతిలో ఓడిపోయింది.టోర్నమెంట్ రెండో సెమీ-ఫైనల్ మ్యాచ్ పాకిస్తాన్-ఎ, శ్రీలంక-ఎ మధ్య జరుగుతుంది. ఈ మ్యాచ్ నవంబర్ 21న రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది.ఈ రెండు మ్యాచ్‌లు దోహాలోని వెస్ట్ ఎండ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతాయి. పాకిస్తాన్-ఎ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఓటమి ఎరుగని ఏకైక జట్టు. సెమీ-ఫైనల్స్‌లో గెలిచిన రెండు జట్లు ఫైనల్‌కు చేరుకుంటాయి. నవంబర్ 23, ఆదివారం నాడు ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025 కొత్త విజేత ఎవరో తెలిసిపోనుంది. సెమీ-ఫైనల్‌కు చేరుకున్న జట్లలో బంగ్లాదేశ్ మాత్రమే ఇప్పటివరకు ఈ టోర్నమెంట్‌ను గెలవలేదు.

# రెండో టెస్ట్‌కు శుభ్‌మన్ గిల్.. బీసీసీఐ కీలక అప్‌డేట్!



టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కీలక అప్‌డేట్ ఇచ్చింది. సౌతాఫ్రికాతో కోల్‌కతా వేదికగా జరిగిన తొలి టెస్ట్ సందర్భంగా శుభ్‌మన్ గిల్ మెడ నొప్పితో బాధపడిన సంగతి తెలిసిందే. నిద్రలో మెడలు పట్టేసినా.. పెయిన్ కిల్లర్స్ సాయంతో బ్యాటింగ్‌కు దిగిన శుభ్‌మన్ గిల్ మూడే మూడు బంతులు ఆడి రిటైర్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఈ మూడు బంతుల్లో గిల్ ఓ బౌండరీ బాదాడు.అయితే ఈ బౌండరీ బాదే క్రమంలో అతని మెడ నరాలపై ఒత్తిడి పడి నొప్పి తీవ్రమైంది. దాంతో అతను బ్యాటింగ్ చేయలేక మైదానం వీడాడు. మళ్లీ బ్యాటింగ్‌కు రాలేదు. సాయంత్రానికి నొప్పి తీవ్రం కావడంతో గిల్‌ను కోల్‌కతాలోని వుడ్ ల్యాండ్స్ ఆసుపత్రికి తరలించి ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. 24 గంటల తర్వాత అతన్ని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. గిల్‌కు విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు.దాంతో అతను రెండో టెస్ట్ ఆడటంపై సందేహాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో బీసీసీఐ తాజాగా గిల్ గాయానికి సంబంధించి ఓ కీలక ప్రకటనను విడుదల చేసింది. శుభ్‌మన్ గిల్ ఆరోగ్యం ప్రస్తుతం బాగానే ఉందని స్పష్టం చేసింది.'కోల్‌కతా టెస్ట్‌లో మెడ గాయానికి గురైన శుభ్‌మన్ గిల్‌ను ఆసుపత్రికి తరలించారు. ఒక రోజు అబ్జర్వేషన్‌లో ఉంచి తర్వాత అతన్ని డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం అతను వైద్య చికిత్సకు బాగానే స్పందిస్తున్నాడు. భారత జట్టుతో కలిసి రెండో టెస్ట్ వేదికైన గౌహతికి బుధవారం బయల్దేరుతాడు. బీసీసీఐ మెడికల్ టీమ్ అతన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుంది. అతని పరిస్థితిని బట్టి రెండో టెస్ట్ ఆడే విషయంపై టీమ్‌మేనేజ్‌మెంట్ తుది నిర్ణయం తీసుకుం టుంది.'అని బీసీసఐ ఆ ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం శుభ్‌మన్ గిల్ రెండో టెస్ట్‌కు అందుబాటులో ఉన్నాడని ఈ ప్రకటన ద్వారా స్పష్టం చేసింది.కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్ట్‌లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో టీమిండియా ఓటమిపాలైన సంగతి తెలిసిందే. 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా ఛేదించలేకపోయింది. శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ చేయకపోవడం టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ పరాజయం నేపథ్యంలో రెండో టెస్ట్ తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. శనివారం నుంచి గౌహతి వేదికగా రెండో టెస్ట్ ప్రారంభం కానుంది.

# అందాల భామకి ఎక్కడ తేడా కొడుతుంది..?



అందం అభినయం ఉంటే చాలు వరుస ఛాన్స్ లు వచ్చేస్తాయి. కానీ ఆ రెండిటిలో పాటు లక్ అనే ఫ్యాక్టర్ కూడా ఉండాలి లేదంటే కాస్త ఇబ్బంది పడక తప్పదు. ప్రస్తుతం అలాంటి పరిస్థితుల్లోనే ఉంది అందాల భామ భాగ్య శ్రీ బోర్స్. మామూలుగా అయితే రవితేజ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన హీరోయిన్ కి హిట్ క్రేజ్ రావడమే కాదు కెరీర్ అదిరిపోతుంది. అదే దారిలో మిస్టర్ బచ్చన్ తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ బోర్స్. ఐతే ఆ సినిమా కమర్షియల్ గా వర్క్ అవుట్ కాలేదు కాబట్టి ఫస్ట్ షాక్ తగిలినట్టు అయ్యింది.ఐతే అది ఫ్లాప్ అయినా అమ్మడికి వరుస ఛాన్స్ లు వచ్చాయి. రెండో సినిమాగా రిలీజైన విజయ్ దేవరకొండ కింగ్ డమ్ మీద చాలా హోప్స్ పెట్టుకుంది భాగ్య శ్రీ. ఐతే ఆ సినిమా కూడా నిరాశపరచింది. ముఖ్యంగా భాగ్య శ్రీ రోల్ కూడా రన్ టైమ్ లిమిటేషన్స్ వల్ల క్లారిటీ లేకుండా పోయింది. ఇక థర్డ్ అటెంప్ట్ గా వచ్చిన కాంత సినిమా కూడా కమర్షియల్ సక్సెస్ అందుకోలేదు.తెలుగులో దుల్కర్ సినిమా అంటే కచ్చితంగా సూపర్ హిట్టే అనే రేంజ్ క్రేజ్ ఏర్పరచుకున్నాడు. అలాంటి దుల్కర్ తో కాంత సినిమా చేసిన భాగ్య శ్రీ ఆ సినిమాతో కూడా ఫెయిల్యూర్ చవిచూసింది. ఐతే 3 సినిమాల్లో కింగ్ డమ్ లో తప్పితే మిగతా రెండిటిలో అటు గ్లామర్ పరంగా యాక్టింగ్ పరంగా భాగ్య శ్రీకి మంచి మార్కులే వేశారు ఆడియన్స్.ఇక ఫైనల్ గా అమ్మడి చేతిలో ఉన్న ఒకే ఒక్క సినిమా ఆంధ్రా కింగ్ తాలూకా. రామ్ తో జత కట్టిన ఈ అమ్మడు అతనితో తొలి హిట్ అందుకుంటుందా అన్నది ఎగ్జైటింగ్ గా ఉంది. రామ్ తో తొలి పరిచయమైన ఇలియానా, కీర్తి సురేష్ లాంటి వాళ్లు స్టార్ హీరోయిన్స్ గా ఒక రేంజ్ కి వెళ్లారు. మరి అదే దారిలో భాగ్యానికి రామ్ సినిమా సక్సెస్ అందిస్తుందేమో చూడాలి.రామ్ భాగ్య శ్రీ చేసిన ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా ప్రమోషన్స్ అయితే ఇంప్రెసివ్ గా ఉన్నాయి.. ఈ సినిమా ఒక ఫ్యాన్ బయోపిక్ గా మేకర్స్ చెబుతూ వస్తున్నారు. మరి సినిమాతో భాగ్యానికి ఏమేరకు లక్ కలిసి వస్తుందో చూడాలి. ఆంధ్రా కింగ్ తాలూకా రిజల్ట్ ని బట్టే భాగ్య శ్రీ కెరీర్ ఆధారపడి ఉంటుందని చెప్పొచ్చు. ముఖ్యంగా సినిమా హిట్ పడితే అమ్మడు కూడా మరింత రెచ్చిపోదామనే ప్లాన్ తోనే ఉంది. మరి భాగ్యం కోరుకున్న ఆ ఒక్క హిట్ సినిమా ఆంధ్రా కింగ్ అవుతుందా లేదా అన్నది ఈ మంత్ ఎండ్ సినిమా రిలీజ్ అయ్యాక తెలుస్తుంది. హీరో రామ్ కూడా ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకునాడు. అతను కూడా ఈమధ్య వరుస ఫ్లాపులతో కెరీర్ ట్రాక్ తప్పాడు.

# 'ఐ బొమ్మ' రవి అరెస్టు వేళ.. భారీగా ఆ మూవీ టికెట్ ధరల తగ్గింపు




'ఐ బొమ్మ' రవి అరెస్టు నేపథ్యంలో చోటు చేసుకున్న పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. పైరసీకి పాల్పడుతూ.. తెలుగు చిత్ర పరిశ్రమను భారీగా దెబ్బ తీస్తున్న అతడి అరెస్టుపై చిత్రపరిశ్రమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ.. పోలీసులకు థ్యాంక్స్ చెబుతుంటే.. సోషల్ మీడియాలో మాత్రం అందుకు భిన్నమైన స్పందనలు రావటం తెలిసిందే. ఐ బొమ్మ రవి అరెస్టు వేళ.. సినిమా టికెట్ ధరలు.. థియేటర్లలో తినుబండారాల ధరలపై చర్చ రాజుకుంది. ఇలాంటి వేళ.. సంచలన నిర్ణయాన్ని ప్రకటించిందో చిత్ర యూనిట్.ప్రముఖ ఓటీటీ సంస్థల్లో ఒకటైన 'ఈటీవీ విన్' రూపొందించిన ఈ మూవీకి నిర్మాతలుగా బన్నీ వాసు.. వంశీ నందిపాటి నిర్మిస్తున్న ఈ మూవీ "రాజు వెడ్స్ రాంబాయి". ఈ శుక్రవారం (నవంబరు 21) థియేటర్లలో విడులయ్యే ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా మూవీ టీం కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయి క్రిష్ణ మాట్లాడుతూ.. పైరసీపై ఈటీవీ విన్ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందన్నారు.తమ ప్లాట్ ఫామ్ మీద విడుదలైన "క" మూవీ పైరసీ కాకుండా అడ్డుకున్నామని.. అప్పుడు దాని గురించి చాలామంది మాట్లాడుకున్నారన్నారు అదే సమయంలో ఇప్పుడు 'ఐ బొమ్మ' రవి అరెస్టు గురించి కూడా పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారని.. అతడ్ని పట్టుకున్న పోలీసు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. "ఈ సందర్భంగా మూవీ టికెట్ ధరలు పెరిగిపోయాయని.. అవి తగ్గితేనే థియేటర్లకు వస్తామనే మాటలు ప్రేక్షకుల నుంచి వినిపిస్తున్నాయి. థియేటర్ లో పాప్ కార్న్.. వాటర్ బాటిల్ ధరలు పెరిగాయి. థియేటర్లకు వెళ్లి ఎందుకు చూడలని అంటున్నారు. అందుకే మా చిత్రాన్ని సింగిల్ థియేటర్లలో రూ.99కు.. మల్టీప్లెక్స్ ల్లో రూ.105కే చూపించాలని నిర్ణయం తీసుకున్నాం" అని వెల్లడించారు. అఖిల్ తేజస్విని జంటగా సాయిలు కంపాటి తెరకెక్కించిన ఈ మూవీ మీద అంచనాల కన్నా.. తాజా నిర్ణయం మీదనే ఎక్కువ చర్చ జరుగుతుందని మాత్రం చెప్పక తప్పదు.

# బాక్సాఫీస్ దగ్గర ప్రభాస్ 'రాజసం'!



సాధారణంగా స్టార్ హీరోల మధ్య పోటీ ఎక్కడ ఉంటుంది? కొత్త సినిమా రిలీజ్ అయినప్పుడు, మొదటి రోజు కలెక్షన్ల దగ్గర ఉంటుంది. కానీ, ప్రభాస్ విషయంలో మాత్రం సీన్ పూర్తిగా వేరు. ఆయన కొత్త సినిమాలే కాదు, పాత సినిమాలు కూడా బాక్సాఫీస్ దగ్గర రికార్డుల మోత మోగిస్తున్నాయి. రీ రిలీజ్ ట్రెండ్ లో మిగతా హీరోలు కేవలం ఫ్యాన్స్ హంగామా కోసం సినిమాలు వేస్తుంటే, ప్రభాస్ సినిమాలు మాత్రం కమర్షియల్ గా కూడా సత్తా చాటుతూ, డిస్ట్రిబ్యూటర్లకు లాభాల పంట పండిస్తున్నాయి.ప్రస్తుతం రీ రిలీజ్ మార్కెట్ లెక్కలు చూస్తుంటే, ప్రభాస్ స్టామినా ఏంటో అర్థమవుతుంది. ఈ లిస్టులో అగ్రస్థానంలో ఉన్న సినిమాకు, మిగిలిన వాటికి మధ్య ఉన్న అంతరం చూస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. ఇండియన్ సినిమా గతిని మార్చిన ఆ ఒక్క సినిమా, మళ్ళీ మళ్ళీ థియేటర్లకు జనాన్ని రప్పిస్తూనే ఉంది. అదే 'బాహుబలి'. ఇది ఒక సినిమా కాదు, ఒక ఎమోషన్ అని మరోసారి రుజువైంది.రీ రిలీజ్ రికార్డుల్లో 'బాహుబలి: ది ఎపిక్' ఏకంగా 52.2 కోట్ల గ్రాస్ వసూలు చేసి ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచింది. ఒక పాత సినిమాకు ఈ రేంజ్ కలెక్షన్స్ రావడం అనేది సామాన్యమైన విషయం కాదు. ఇన్నేళ్లయినా ఆ విజువల్స్, ఆ డ్రామాను బిగ్ స్క్రీన్ మీద చూడాలనే ఆసక్తి ప్రేక్షకుల్లో ఏమాత్రం తగ్గలేదని ఈ నంబర్ చెబుతోంది. ఇది చాలామంది టైర్ 2 హీరోల కొత్త సినిమాల లైఫ్ టైమ్ కలెక్షన్ కంటే ఎక్కువ కావడం విశేషం.మిగతా సినిమాలు అవి రిలీజ్ అయిన థియేటర్ కౌంట్ ప్రకారం ఆ రేంజ్ కు తగ్గట్టు మంచి కలెక్షన్స్ అందుకున్నాయి. ఇక రెండో స్థానంలో రీసెంట్ బ్లాక్ బస్టర్ 'సలార్' నిలిచింది. ఈ సినిమా రీ రిలీజ్ లో 4.3 కోట్ల గ్రాస్ రాబట్టింది. సినిమా వచ్చి ఎంతో కాలం కాకపోయినా, అందులోని డార్క్ యాక్షన్, ప్రభాస్ కటౌట్ కు ఉన్న క్రేజ్ వల్ల జనం మళ్ళీ థియేటర్లకు క్యూ కట్టారు. ఇది ప్రభాస్ మాస్ ఇమేజ్ కు నిదర్శనం. ఇక మూడో స్థానంలో 'వర్షం' 3.5 కోట్లతో నిలిచింది. వింటేజ్ ప్రభాస్ ను, ఆ మ్యూజిక్ మ్యాజిక్ ను ఆస్వాదించడానికి ఫ్యాన్స్ దీనికి బ్రహ్మరథం పట్టారు.మరోవైపు స్టైలిష్ డాన్ గా ప్రభాస్ ను చూపించిన 'బిల్లా' కూడా రీ రిలీజ్ రేసులో వెనక్కి తగ్గలేదు. అది 1.1 కోట్ల గ్రాస్ ను సొంతం చేసుకుంది. కథ పాతదే అయినా, మేకింగ్ లో ఉన్న స్టైల్ వల్ల ఈ సినిమా ఇప్పటికీ ఫ్రెష్ గానే అనిపిస్తుంది. ఇలా లవ్, యాక్షన్, స్టైల్, ఎపిక్ డ్రామా.. ఏ జానర్ అయినా ప్రభాస్ ఉంటే చాలు జనం చూస్తారని ఈ లెక్కలు చెబుతున్నాయి. ఇక రాబోయే రోజుల్లో ఇంకే పాత సినిమాలు వచ్చి ఇంకెన్ని రికార్డులు బద్దలు కొడతాయో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM